ప్రజాశక్తి
మంగళవారం 26 సెప్టెంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

మనకోడిపై కేంద్రం కత్తి

- మన కోడిపై కేంద్రం కత్తి
- అమెరికా నిషేధించిన భాగాల దిగుమతికి ఒప్పందం
- దేశీయ పౌల్ట్రీపరిశ్రమ కుదేలయ్యే ప్రమాదం
- ఒప్పందంపై పెంపకందార్ల ఆగ్రహం

లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తూ.. రూ.కోట్లల్లో టర్నోవర్ కలిగిన పౌల్ట్రీ వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వం పెద్ద దెబ్బ కొట్టింది. ఢిల్లీలో ఇటీవల జరిగిన జి20 సదస్సులో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ విధానం ద్వారా పౌల్ట్రీరంగం వెన్ను విరిగి లక్షలాది మంది ఉపాధికి గండి పడడంతోపాటు ప్రజల ఆరోగ్యంపైనా తీవ్ర ప్రతికూల ప్రభావం చూపనుంది

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

కుటీర పరిశ్రమగా మొదలైన కోళ్ల పెంపకం అనంతరం కాలంలో పౌల్ట్రీపరిశ్రమగా ఎదిగి లక్షలాది మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తోంది. కార్పొరేట్ రంగమూ ఈ వ్యాపారంలోకి ప్రవేశించింది. ఈ క్రమంలో కోళ్ల ఫారాల్లో కూలీలు మొదలు కోళ్లను రవాణా చేసే కార్మికులు, రవాణా వాహనాల్లో పనిచేసేవారు, చికెన్ దుకాణాలు, వాటిల్లో పనిచేసేవారు, చికెన్ ఆధారిత తినుబండారాలు తయారీదార్లు, వాటి విక్రేతలు, ఆయా షాపుల్లో పనిచేసే వారు ఇలా ఎన్నో లక్షల మంది ఈ పరిశ్రమపై ఆధారపడ్డారు. ఇలాంటి పరిశ్రమ కరోనా కాలంలో తీవ్రంగా దెబ్బతింది. అనంతరం పుంజుకుని గాడిన పడుతున్నట్లు కనిపిస్తున్నా అడపాదడపా వివిధ రకాల పుకార్లతో, వాతావరణ పరిస్థితులతో అప్పుడప్పుడూ నష్టాలను చవి చూస్తోంది.

గుంటూరు జిల్లాలో 30 లక్షల బాయిలర్ కోళ్లు, పల్నాడు జిల్లాలో 15 లక్షల బాయిలర్ కోళ్లను పెంచే ఫారాలు ఉన్నాయి. ఇవి కాకుండా గుంటూరు జిల్లాలో 23 లక్షల లేయర్స్ (గుడ్లు పెట్టే కోళ్లు),

2లో

పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో నిరసన ప్రదర్శనలో అంగన్వాడీలు, వివిధ సంఘాల నాయకులు

నిర్బంధంపై ఆగ్రహం

అరెస్టయిన అంగన్వాడీలకు పలు సంఘాల పరామర్శ, సంఘీభావం - పిడుగురాళ్లలో నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా విలేకర్లు

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు సోమవారం విజయవాడ మహాధర్నాకు వెళ్తుండగా వివిధ జిల్లాలకు చెందిన వారిని పోలీసులు అరెస్టు చేశారు. వారిని మంగళగిరి, తాడేపల్లి, పెదకాకాని తదితర పోలీస్‌స్టేషన్లకు తరలించారు. మంగళగిరి పోలీస్‌స్టేషన్‌కు ప్రకాశం, అనంతపురం, పల్నాడు జిల్లాలకు చెందిన 65 మంది తీసుకురాగా వారిని వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, ఇ.అప్పారావు, పి.బాలకృష్ణ, ఎం.ఫకీరయ్య, వై.కమలాకర్, ఎం.భాగ్యరాజు, టి.శ్రీనివాసరావు, షేక్ జానీబాషా, బి.కోటేశ్వరి, ఎ.సామ్‌రెడ్డి పరామర్శించారు. అంగన్వాడీలను విడుదల చేయాలని స్టేషన్ వద్ద ధర్నా చేశారు. సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వి.దుర్గారావును పోలీసులు బందరు రోడ్డులో అరెస్టు చేశారు. పెదకాకాని స్టేషన్‌కు తెచ్చిన అంగన్వాడీలను యూనియన్ నాయకులు పి.రాధా, ఎన్.శివాజీ పరామర్శించారు. హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందని, సమస్యలను పరిష్కరించపోగా నిర్బంధాలు దారుణమని అన్నారు. అయినా ఉద్యమాన్ని ఆపబోమని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా అంగన్వాడీల అరెస్టును జనసేన

2లో

పల్నాడులో రెండు కేంద్రీయ విద్యాలయాలు

ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం 4 లో

ముగిసిన దేహదారుఢ్య పరీక్షలు

చివరి రోజు 39 మంది అర్హత 2 లో

స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

వర్షాభావంతో దెబ్బతిన్న పైర్లను పరిశీలించి పరిహారం ఇవ్వాలి : సిపిఎం 2 లో

మాట్లాడుతున్న మాగంటి హరిబాబు

పల్నాడును కరువు జిల్లాగా ప్రకటించండి

సాగునీటిపై ప్రణాళిక విడుదల చేయాలి

పనుల్లేక అవస్థ పడుతున్న కూలీలు

కలెక్టర్‌కు కౌలురైతు సంఘం విన్నపం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులు, కౌలురైతులు, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలి కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. అనంతరం హరిబాబు విలేకర్లతో మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో 2023-24 సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్‌లో

2లో

గుంటూరు కలెక్టరేట్ ఎదుట ధర్నా

2 లో

ఒపిఎస్‌ను సాధించే వరకూ పోరాటం

సిపిఎస్, జిపిఎస్ ఒక్కటే - గుంటూరు, పల్నాడు కలెక్టరేట్‌ల ఎదుట ఫ్యాప్టో ఆందోళన

నరసరావుపేటలో ప్రదర్శన

రూ.10 లక్షల బయో ఉత్పత్తులు సీజ్

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు అర్బన్ వ్యవసాయాధికారులు, గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సాధారణ తనిఖీలలో భాగంగా స్థానిక పట్నంబజారులోని వినాయక ఎంటర్‌ప్రైజెస్‌లో సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఐదు కంపెనీలకు చెందిన సుమారు రూ.10 లక్షల విలువైన 289.12 లీటర్ల బయో స్టిమ్యులెంట్స్‌ను గుర్తించి వాటి విక్రయాలు నిలిపేశారు. అధికారులు గుర్తించిన వాటిల్లో జి2, జి3 అనుమతులు లేనివి, తెలంగాణ రాష్ట్రానికి చెందిన సృజన లైఫ్ సైన్సెస్, రియో అగ్రిసైన్సెస్, యూనిక్ అగ్రికేర్, ఆర్ఆర్ బయోలాజికల్స్, అలాగే గుంటూరు గోరంట్లకు చెందిన సుదర్శన్ ఆగ్రీ అండ్ బయోకెమికల్స్ కంపెనీలు ఉన్నాయి. ఆయా కంపెనీలు బయోస్టిమ్యులెంట్స్ తయారీకి కావాల్సిన అనుతిపత్రాలు జి2, జి3 లేకుండా తయారు చేస్తున్నట్లు గుర్తించారు. తనిఖీల్లో ఎడిఎ టి.శ్రీనివాసరావు, వ్యవసాయాధికారులు బి.కిషోర్, బి.అంజిరెడ్డి పాల్గొన్నారు.

మనకోడిపై కేంద్రం కత్తి

(మొదటి పేజీ తరువాయి)

పల్నాడు జిల్లాలో 6 లక్షలకు పైగా లేయర్స్ కోళ్లను రైతులు పెంచుతున్నారు. ఈ పౌల్ట్రీల్లో సుమారు 2 వేల మందికి పైగా కూలీలు పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. పల్నాడు జిల్లాలో వారానికి 14 నుండి 16 వేల టన్నుల కోళ్ల క్రయవిక్రయాలు జరుగుతుంది. ఈ టర్నోవర్ ప్రస్తుత ధరల ప్రకారం సుమారు రూ.4 కోట్లు. అయితే కేంద్ర ప్రభుత్వం తాజాగా అమలు చేయనున్న విధానాలతో ఏకంగా దేశీయ పౌల్ట్రీ రంగమే ప్రమాదంలోకి వెళ్లనుంది.

అమెరికాలో నిషేధించిన బ్రాయిలర్ కోడి శరీర బాగాలైన కాలేయం (లివర్), తొడబాగం (లెగ్ పీస్) వంటి పదార్థాలకు దేశంలోకి దిగుమతి చేరుకునేలా ఇండియా-అమెరికా మధ్య జి20 సదస్సులో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో ఫలితంగా అమెరికా నుండి చికెన్ లివర్, లెగ్‌పీస్‌లు భారీగా ఇండియాకు దిగుమతి కానున్నాయి. వీటిపై సుంకాన్ని బాగా తగ్గించారు. దీనివల్ల దేశీయంగా పౌల్ట్రీ పరిశ్రమ తీవ్ర ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటుందని నిర్వాహకులు చెబుతున్నారు.

అమెరికాలో కోళ్ల పెంపకంలో భాగంగా పంది, గేదె మాంసాన్ని బ్రాయిలర్ కోళ్లకు ఆహారంగా ఇస్తారు. ఈ ఆహారం ప్రభావం కోడి శరీరంలోని కాలేయం, తొడ భాగంలో ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి కోళ్ల మాంసం తింటే అనారోగ్యమని అమెరికాలో వైద్య నిపుణుల హెచ్చరికతో అక్కడ వాటి విక్రయాలను నిషేధించారని తెలిసింది.

మన దేశంలో బ్రాయిలర్ కోడికి ఆహారంగా సోయా 90 శాతం, మిగతా 10 శాతం మొక్కజొన్న, జొన్న, ధాన్యం నూక, గోధుమలు, రాగులును ఉడికించి ఆహారంగా ఇస్తారు. వీటిని ఆహారంగా తీసుకున్న కోళ్లు తక్కువ కాలంలోనే అధిక బరువుతో పెరుగుతాయి. సోయాలో పీచు పదార్థాలు, మొక్కజొన్నలోని లినోలిక్ ఆసిడ్, విటమిన్ ఇ, బి1, బి6, నియాసిన్, ఫోలిక్ ఆసిడ్, రైబోఫ్లోవింగ్, తదితర విటమిన్లు పుష్కలంగా ఉన్న మొక్కజొన్నను దాణాగా ఇస్తారు.

ప్రమాదకర ఒప్పందం

గుంటూరు విజయ్‌కుమార్, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి.

అమెరికాలో నిషేధించిన వ్యర్థాలను విక్రయించే సొమ్ము చేసుకుందామనే ఆ దేశ కంపెనీలతో మనదేశ పాలకులు చీకటి ఒప్పందం చేసుకోవడం దారుణం. ప్రజల ఆరోగ్యానికి, ఉపాధికి ప్రాధాన్యమేమీ ఇవ్వకుండా దిగుమతులకు అనుమతించడం ప్రమాదకరం. ఈ ఒప్పందం కోళ్ల పరిశ్రమపై ప్రత్యక్షంగా ఆధారపడి జీవించే వారిపైనే కాకుండా పరోక్షంగా వ్యవసాయ రంగంపైనా పడుతుంది. కోళ్లకు ఆహారంగా ఇచ్చే పంటల విక్రయాలు తగ్గుతాయి. ఇప్పటికే పౌల్ట్రీ పరిశ్రమ, వ్యవసాయ రంగాలు ప్రభుత్వ ప్రోత్సాహం లేక నష్టాలను చవి చూస్తున్నాయి. చాలా కోళ్ల ఫారాలు నిర్వహణ కొనసాగించలేక మూత పడ్డాయి. పౌల్ట్రీ పరిశ్రమలకు విద్యుత్, దాణాలు రాయితీలపై ఇచ్చి ప్రోత్సహించాలి. తాజా ఒప్పందాన్ని రద్దు చేసుకోకుంటే పౌల్ట్రీ నిర్వాహకులతో కలిసి పోరాడతాం.

దాసరి ఆంజనేయులు, ఇక్కుర్తి, నరసరావుపేట మండలం.

రాష్ట్రంలో కోళ్ల దిగుమతులు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. పొరుగు రాష్ట్రాల్లో కోళ్ల పరిశ్రమలకు అనేక రాయితీలిచ్చి ప్రోత్సహిస్తుండడంతో ఉత్పత్తి వ్యయం తగ్గి ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు చేస్తున్నారు. మాకు 10 వేల కోళ్లను పెంచే షెడ్ ఉన్నా ప్రస్తుత పరిస్థితుల వల్ల 5 వేల కోళ్లనే పెంచుతున్నాను. అలాంటిది అమెరికాతో ఒప్పందం వల్ల పౌల్ట్రీ రంగమే దయనీయంగా మారుతుంది.

పుచ్చకాయల వేణుగోపాలరావు, లక్ష్మీ చికెన్, ఎగ్ ట్రేడింగ్ సెంటర్, నరసరావుపేట.

రాయితీల వల్ల 20 ఏళ్ల క్రితం దేశంలోనే కోళ్ల ఉత్పత్తిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉండగా ఎగుమతి సాధ్యమైంది. ఇప్పుడు తెలంగాణ, పూణే, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఒరిస్సా, అస్సాం రాష్ట్రాలే ఇక్కడికి దిగుమతి చేస్తున్నాయి. జి20 సదస్సులో ఒప్పందానికి ముందే బొంబాయి వంటి మహానగరాల్లో ఇప్పటికే చాటు మాటుగా అమెరికా తమ ఉత్పత్తులను విక్రయిస్తోంది. తాజా ఒప్పందంతో భారత పౌల్ట్రీ రంగం మరింత సంక్షోభంలోకి వెళుతుంది.

ఒపిఎస్‌ను సాధించే వరకూ పోరాటం

సిపిఎస్, జిపిఎస్ ఒక్కటే - గుంటూరు, పల్నాడు కలెక్టరేట్‌ల ఎదుట ఫ్యాప్టో ఆందోళన

గుంటూరులో ప్రదర్శన, పల్నాడులో వినతిపత్రం ఇస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

సిపిఎస్, జిపిఎస్ ఒక్కటేనని వాటిని అంగీకరించబోమని ఫ్యాప్టో నాయకులు స్పష్టం చేశారు. సిపిఎస్ రద్దు చేస్తామని ఉద్యోగులకు ఇచ్చిన హామీని విస్మరించి, అసెంబ్లీలో ఏకపక్షంగా జిపిఎస్ ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో సోమవారం గుంటూరు, పల్నాడు కలెక్టరేట్‌ల ఎదుట ఆందోళన చేపట్టారు. గుంటూరులో కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్‌లో నిరసన తెలిపి, అనంతరం అక్కడి నుండి ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ ప్రధాన గేటు ఎదుట బైటాయించి ఆందోళన కొనసాగించారు. అనంతరం ఫ్యాప్టో నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో స్థానిక శంకరభారతిపురం జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు 'మీకేమో పెన్షనా.. మాకేమో టెన్షనా, పెట్టుబడులు పెన్సన్.. మాకొద్దీ టెన్షన్, ఓపిఎస్ అమలు చేయాల'ని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో గుంటూరు, పల్నాడు జిల్లాల చైర్మన్లు ఎం.కళాధర్, సంపత్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగుల్ని నమ్మించి మోసగించిందని విమర్శించారు. సిపిఎస్, జిపిఎస్ రెండింటిలోనూ ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ ఉంటుందని, రెంటికీ తేడా లేదని అన్నారు. ఫ్యాప్టో రాష్ట్ర సెక్రెటరీ జనరల్ మంజుల ముఖ్యవక్తగా పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న జిపిఎస్ గ్యారెంటీ పెన్షన్ కాదని, మోసపూరిత స్కీమ్ అన్నారు. హామీ ఇచ్చి, ఎన్నికల్లో గెలిచాక మాట తప్పటం సరికాదన్నారు. ప్రజాస్వామ్యయుతంగా చేపడుతున్న నిరసనలు కూడా ప్రభుత్వం అడ్డుకోవాలని చూస్తోందని విమర్శించారు. రాష్ట్ర ఫ్యాప్టో సభ్యులు తిమ్మన్న మాట్లాడుతూ దేశంలో హామీ ఇవ్వని అనేక రాష్ట్రాలు సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని తీసుకువస్తే, ఎపి ప్రభుత్వం మాత్రం హామీ ఇచ్చి, నాలుగేళ్ల పాలన తర్వాత జిపిఎస్‌ను తెరపైకి తేవటం మోసం చేయటమేనన్నారు. ఎపిసిపిఎస్‌ఇఎ నాయకులు పార్థసారధి మాట్లాడుతూ ప్రభుత్వం ఒపిఎస్ పునరుద్ధరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ జిపిఎస్‌ను ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు వ్యతిరేకిస్తున్నా బలవంతంగా అమలుకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. జిపిఎస్‌లో భద్రతేమీ లేదని అన్నారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు బసవలింగరావు, డి.పెదబాబు, బి.ఆదిలక్ష్మి, జి.వేళాంగిణిరాజు, సుబ్బారెడ్డి, ఎండి.ఖలీద్, మేకల సుబ్బారావు, ఎపిసిపిఎస్‌యుఎస్ నాయకులు తిరుమలరెడ్డి, సిపిఎస్ నాయకులు సిహెచ్.ఆదినారాయణ, జోసఫ్ సుధీర్ పాల్గొన్నారు. నరసరావుపేట కార్యక్రమంలో నాయకులు బేగ్, సిఎం దాస్, ఫ్యాప్టో కో-చైర్మన్లు జి.విజయసారధి, సుభాని, ఎం.శ్రీనివాసరావు, ఎం.మోహనరావు, నాయకులు సుభాని, పి.శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

- వర్షాభావంతో దెబ్బతిన్న పైర్లను పరిశీలించి పరిహారం ఇవ్వాలి
- అంగన్వాడీల అరెస్టులు దుర్మార్గం : సిపిఎం

మాట్లాడుతున్న గుంటూరు విజయ్ కుమార్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పీకల్లోతు సంక్షోభంలో కూరుకుపోయిన రైతులను ఆదుకునేందుకు తక్షణమే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, పంటలకు కేరళ తరహాలో మద్దతు ధర కల్పించడంతో పాటు రైతులకు భరోసా కల్పించాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో సోమవారం సిపిఎం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. విజయ్‌కుమార్ మాట్లాడుతూ రైతులను ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని, రైతులు తలుచుకుంటే ప్రభుత్వాలను పడగొట్టే శక్తి ఉందనే విషయాన్ని గుర్తించాలని అన్నారు. ఖరీఫ్‌లో పైర్లు తీవ్రమైన వర్షాభావం కారణంగా ఎండిపోతున్నాయని ఎండిపోతున్నాయని, అయినా ప్రభుత్వంలో స్పందన లేదని విమర్శించారు. రైతు భరోసా కేంద్ర సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారుల సత్వరమే పొలాలను పరిశీలించి నష్టం అంచనా వేసి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రబీలో ప్రత్యామ్నాయ పంటలు సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, రాయితీపై విత్తనాలు, ఎరువులు ఇవ్వాలని, ఆయా పంటల ధరలను ముందే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు తమ హక్కుల సాధన కోసం చలో విజయవాడకు పిలుపునిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడే నిర్బంధించి అరెస్టులు చేశారని ఖండించారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుంటే ప్రత్యక్ష కార్యచరణకు దిగుతామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, వై.గోపాలరావు పాల్గొన్నారు.

మంగళగిరి పోలీస్‌స్టేషన్‌లో పరామర్శ

నిర్బంధంపై ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఖండించారు. అంగన్వాడీలకు ఎన్నో హామీలచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వాటిని నిస్మరించారన్నారు. తమకు ఇచ్చిన హామీలను ప్రభుత్వానికి గుర్తు చేస్తూ, వాటిని నెరవేర్చాలని అడుగుతుంటే వారిని అరెస్టు చేసి, భయపెట్టడం అప్రజాస్వామికమన్నారు. అంగన్వాడీల పోరాటానికి జనసేన పార్టీ మద్దతునిస్తోందని స్పష్టం చేశారు. అరెస్టులను ఖండిస్తూ పల్నాడు జిల్లా పిడుగురాళ్లలోని బ్యాంక్ సెంటర్ నుండి పోలీస్ స్టేషన్, ఐలాండ్ సెంటర్ వరకు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడారు. బి.వెంకటేశ్వర్లు, ఎస్.వెంకటకృష్ణ, హజర, శివరంజని, సుజాత, రామలక్ష్మి, వెంకటరమణ, జయశ్రీ, శాంతికుమారి, సుహాసిని, శైలజ పాల్గొన్నారు. సమస్యలు పరిష్కరించాలంటే పోలీసులతో అరెస్టు చేయించడం సిగ్గుమాలిన చర్యని సిఐటియు గుంటూరు జిల్లా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.లక్ష్మీనారాయణ, వై.నేతాజీ, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్ మండిపడ్డారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ విజయవాడలో ధర్నా చేయటానికి సిద్ధపడితే ప్రభుత్వం, నిన్నటి నుండి మహిళల ఇళ్లకు పోలీసులుని పంపి నోటిసులు ఇచ్చి బెదిరించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన విధానాలను మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యూటీని ఇవ్వాలి, ఎఫ్ఆర్ఎస్ మరియు వివిధ రకాల యాప్ లను రద్దు చేయాలని, 62 ఏళ్లకు రిటైర్మెంట్ వయస్సు పెంచాలని, ఆఖరి వేతనంలో 50శాతం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరెస్టులను సిపిఎం సత్తెనపల్లి పట్టణ, రూరల్ కమిటీలు ఖండించాయి. ఈ మేరకు స్థానిక పుతుంబాక భవన్‌లో సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు డి.విమల, పి.మహేష్, నాయకులు ఎ.వెంకటనారాయణ, జె.రాజ్‌కుమార్ విలేకర్లతో మాట్లాడారు.

ముగిసిన దేహదారుఢ్య పరీక్షలు

ప్రజాశక్తి - గుంటూరు సిటి

గుంటూరు రేజ్ పరిధిలో ఎస్ఐ అభ్యర్థులకు గుంటూరు పోలిస్ పెరెడ్ గ్రౌండ్‌లో కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న దేహదారుఢ్య పరీక్షలు సోమవారం ముగిశాయి. వర్షం కారణంగా వాయిదా పడిన అభ్యర్థులతో పాటు అప్పీల్‌కు వెళ్లిన అభ్యర్థులకూ పరీక్షలు పూర్తయినట్లు ఐజి పాల్‌రాజు తెలిపారు. సోమవారం హాజరైన 81 మంది అభ్యర్థులకు గాను 39 మంది అర్హత సాధించారు. తొలుత ధ్రువపత్రాల పరిశీలన అనంతరం బయోమెట్రిక్, ఎత్తు, ఛాతి కొతలు, 1600 మీటర్లు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎస్‌పి సుప్రజ, డిఎస్‌పిలు శ్రీనివాసరావు, చంద్రశేఖర్‌రావు, ఆర్ఐలు రాజారావు, థామస్‌రెడ్డి, రమేష్ కృష్ణన్, రాఘవయ్య, సిఐలు హైమారావు, సుధాకర్, శ్రీనివాస్‌రావు, బ్రహ్మనాయుడు పాల్గొన్నారు.

పల్నాడును కరువు జిల్లాగా ప్రకటించండి

(మొదటి పేజీ తరువాయి)

5.50 లక్షల ఎకరాలు సాగు కావాల్సి ఉండగా 3 లక్షల ఎకరాల్లోనే పంటలేశారని, ప్రధానంగా ఖరీఫ్‌లో పత్తి, అపరాల పంటలు వర్షాభావ పరిస్థితుల్లో సరైన ఎదుగుదల లేక దెబ్బతింటున్నాయని వివరించారు. కౌలు రైతులు ముందుగానే కౌలు చెల్లించి ఏ పంటవేయాలో అర్థమవ్వక ఆయోమయంలో ఉన్నారని చెప్పారు. వరి సాగుకు నీరువ్వలేమని నీటిపారుదల శాఖ మంత్రి ప్రకటించిన నేపథ్యంలో రబీలో జొన్న, మొక్కజొన్న, అపరాల సాగుకు ఆరుతడి పంటలకు నీటి విడుదలపై స్పష్టమైన ప్రణాళికను ప్రకటించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం దెబ్బతిని రైతులు నష్టాలపాలైన నేపథ్యంలో బ్యాంకుల్లో రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలను రద్దు చేయాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుకు విత్తనాలు, ఎరువులను రాయితీపై సరఫరా చేయాలని కోరారు. మూణ్ణెల్లుగా వ్యవసాయ పనుల్లేక కూలీలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కరువు పెన్షన్ మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రామారావు, మండల కార్యదర్శి కె.ఆంజనేయులు పాల్గొన్నారు.

పురస్కార గ్రహీతలతో నిర్వాహకులు

కలాన్ని ఖడ్గంగా చేసుకుని పోరాడిన జాషువా

ఆరుగురికి పురస్కారాలు ప్రదానం

ప్రజాశక్తి - గుంటూరు

సమాజంలో ఉన్న అసమానతలను, రుగ్మ తలను తన కవిత్వం ద్వారా కలాన్ని ఖడ్గంగా చేసుకుని పోరాటము చేసిన గొప్ప పోరాట యోధుడు మహాకవి జాషువా అని ఎక్స్ డిఐజి చావలి బాలస్వామి అన్నారు. గుంటూరు సంతోష్ నగర్‌లో కార్డ్స్ ఆర్నాల్డ్ పౌలస్ ఆడిటోరియంలో మహాకవి జాషువా 128వ జయంతి సభను కవి ఆచార్య కాకా సుధాకర్ అధ్యక్షతన నిర్వ హించారు. సభలో బాలస్వామి మాట్లాడుతు భారత దేశంలో తెలుగు పద్యానికి అర్థం చెప్పిన కవి చక్రవర్తి జాషువా అని నేటి యువతసమ సమాజ నిర్మాణం కోసం జాషువా రచ నలను చదవాలని ఆయన కోరారు. దళిత రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్. ఎం. స్వర్ణలతాదేవి మాట్లాడుతూ జాషువా నాకు ఇద్దరు గురువులని, పేదరికం, కుల వ్యవస్థ అని తెలిపార న్నారు. పేదరికం సహనాన్ని నేర్పితే, కుల వివక్షఎదిరించే ధైర్యాన్ని నేర్పించిందని జాషువా కవిత లోకానికే చక్రవర్తి అయ్యారని ఆమె అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంబేద్కర్ చైర్ అధ్య క్షులు అబ్రహం లింకన్ మాట్లాడుతూ తెలుగులో జాషువా రచనలు లేని చరిత్ర లేదని అన్నారు.

డాక్టర్ నూతక్కి సతీష్ మాట్లాడుతూ అంబేద్కర్ పూలే జాషువా ఈ ముగ్గురు మాన్యులు దళిత సమాజానికి దిక్సూచి వంటి వారిని పేర్కొన్నారు. డాక్టర్ అరుణ కుమారి సమాజం బ్రతికి ఉన్నంతకాలం జాషువా బ్రతికి ఉంటారని అన్నారు. అనంతరం 2023 దళిత రజిత సంఘం గుర్రం జాషువా పుర స్కార కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరచిన ఆరుగురు ప్రముఖులు డాక్టర్ విజయ, డాక్టర్ అరుణ కుమారి, డాక్టర్ కోండ్రు నాగమల్లేశ్వరి, డాక్టర్ నూతక్కి సతీష్ , .జే. న్యూటన్, తంగిరాల సోనీలకు అవా ర్డులు అందజేశారు. కార్యక్రమంలో కార్స్ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరు అమర్నాథ్ కవి పూర్ణ ప్రజ్ఞా చారి కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం'కు 302 ఫిర్యాదులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సకాలంలో పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యా లయంలో 'జగనన్నకు చెబుదాం' కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ , పులిచింతల ప్రత్యేక అధికారి వసంతబాబు, పుడా అధికారి శ్రీని వాసరెడ పాల్గొని జిల్లా వ్యాప్తంగా వచ్చిన 302 అర్జీలు ను స్వీకరించారు. ప్రజా సమ స్యలను పరిష్కరించ డానికి జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ పల్నాడు సొసైటీ సహకారంతో ఉచిత అన్నదానానికి ఏర్పాటు చేశారు. అన్నదాతలను అధికారులు సత్కరించారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న పల్నాడు కలెక్టర్ ఎల్. శివశంకర్

27న కెఎల్ శాటిలైట్ ఉపగ్రహం ప్రయోగం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ సొంత పరిజ్ఞానంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన చిన్న తరహా ఉపగ్రహ ప్రయోగం చేయబోతున్నామని వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూమినుండి సుమారు 35 కిలోమీటర్ల ఎత్తు వరకు వాతావరణంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తూ పరిశోధనలు చేయడానికి కెఎల్ శాట్ పేరుతో ఒక ఉపగ్రహాన్ని ఆకాశంలోకి పంప డానికి అన్ని రకాల అనుమతులు తమకు వచ్చా యన్నారు. లాంచ్ ఫ్యాడ్ గా గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్ లోని క్రికెట్ మైదానాన్ని ఉపయోగిస్తున్నట్లు ఆయన తెలి పారు. కెఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం తన మొదటి చిన్న తరహా ఉపగ్రహం కెఎల్ శాట్ ని ప్రయోగించేందుకు సిద్ధంగా ఉందని, ఏర్పాట్లన్నీ సిద్ధమయ్యాయన్నారు. వర్శిటీలోని ఆయా విభాగాధిపతులతో పాటు అధ్యా పకులు తమకు సహ కారం అందిస్తున్నారని తెలిపారు. దేశీయ పరికరాలతో తయారు చేసినందున కేవలం రు.2.75 లక్షల వ్య యంతో అతి తక్కవ ఖర్చుతో చిన్న తరహా ఉపగ్రహాన్ని తమ అధ్యాపకులు, విద్యార్ధులు కలిసి రూపొందించారని తెలిపారు.

కెఎల్ శాట్ ఉపగ్రహాన్ని రూపొందించిన బృంద సభ్యులను అభినందిస్తున్న విసి డాక్టర్ జి.పార్ధసారదివర్మ తదితరులు

'ముఖ్యమంత్రి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి'

ప్రజాశక్తి-గుంటూరు సిటి: ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇస్తానని అసెంబ్లీలో ఆత్మసాక్షిగా హామీ ఇచ్చారని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేసి ముఖ్యమంత్రి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, పారామెడికల్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ వి.రమేష్ బాబు సోమవారం డిమాండ్ చేశారు.

నాగరాజు(ఫైల్‌ఫోటో)

కాల్వలో గాలిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ బృందం

గల్లంతైన యువకుని కోసం గాలింపు

ప్రజాశక్తి-తెనాలి: వినాయక నిమజ్జనంలో కాలువలో గల్లంతైన యువకుని అచూకీ లభ్యం కాకపోవటంతో సోమవారం ఎన్డీఆర్ఎఫ్ బృందం రంగంలోకి దిగింది. పట్టణంలోని యడ్ల లింగయ్య కాలనీకి చెందిన ఉప్పు నాగరాజు(30) ఈ నెల 21 అర్ధరాత్రి జరిగిన నిమ జ్జనంలో పాల్గొన్నాడు. విగ్రహాన్ని విఎస్సార్ కళాశాల వం తెన పైనుంచి కాలువలో నిమజ్జనం చేసే సమ యంలో నాగరాజు దూకాడు. తిగిరి బయటకు రాలేదని కొందరు యువకులు వచ్చి భార్య భవానికి సమాచారం ఇచ్చారు. రాత్రంతా గాలించినా ప్రయోజనం లేకపోవటంతో పోలీ సులను అశ్రయించింది. పోలీ సులకు కూడా ఎలాంటి అచూకి లభ్యం కాకపోవటంతో ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని రంగంలోకి దింపగా విఎస్సార్ కళా శాల వంతెన నుంచి రెండు వైపులకూ మధ్య కాలువలో గాలింపు చేపట్టింది.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 31,315
మిర్చి ఎగుమతి	: 30,015
మిర్చి నిల్వ	: 10,152

మిర్చి ధరలు

	రూపాయలలో
334	10,400 - 23,000
నెం.5	10,500 - 23,700
273	18,000 - 20,500
341	10,000 - 23,900
	నాన్ ఎసి
తేజ	10,000 - 24,000
బడిగి	12,500 - 25,500
దేవనూరు డీలక్స్	17,000 - 20,000
తాలుకాయలు	5,000 -14,500
	ఎసి
334	13,000 - 22,200
నెం.5	16,000 - 18,000
341	10,500 - 22,000
4884	21,700 - 21,700
సూపర్ 10	19,500 - 19,500
తేజ	11,000 - 24,200
బడిగి	15,000 - 25,000
దేవనూరు డీలక్స్	18,000 - 18,500
తాలుకాయలు	7,500 -13,000

మహిళ అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి-తెనాలి

మానసిక స్థితి సరిగా లేని మహిళ అదృ శ్యంపై రూరల్ పోలీ సులు కేసు నమోదు చేశారు. ఎస్సై సిహెచ్ వెంక టేశ్వర్లు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని బుర్రి పాలెం గ్రామానికి చెందిన కమతం శ్రావ్య(30) గతనెల 11న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. అయితే అదేనెల13న తిరుపతి రైల్వే స్టేషన్ వద్ద గ్రామానికి చెందిన కొందరు ఆమెను గుర్తిం చారు. ఆమె మానసిక స్థితి సరిగా లేకపోవడంతో వారు పిలిచినప్పటికీ ఆమె వారిని పట్టించుకోలేదు. ఆమెను ఎవరైనా ఎక్కడైనా గుర్తిస్తే తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ 9440796170, సిఐ 9440796219 నంబర్లలో సమాచారమివ్వాల్సిందిగా కోరారు.

కొమతం శ్రావ్య (ఫైల్ ఫొటో)

మాదిపాడు, పులిచింతల చెక్ పోస్టుల వద్ద నిఘా పెట్టాలి

మాట్లాడుతున్న డి. ఎస్. దుర్గాప్రసాద్

ప్రజాశక్తి -క్రోసూరు

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్‌మెంట్ హెడ్ క్వార్టర్స్ పి.నాగమద్దయ్య, నరసరావు పేట ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ డి. ఎస్. దుర్గాప్రసాద్ తో కలిసి క్రోసూరు ఎస్ ఈ బి స్టేషన్‌ను సందర్శించారు. నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం రవాణా,నాటు సారాయి విక్రయాలు తదితర నేరాలపై క్రోసూరు ఎస్ ఈ బి ఇన్‌స్పెక్టర్ కె.వినయ్ కుమార్‌తో సమీక్ష నిర్వహించారు.అనంతరం తెలంగాణ సరిహద్దు ప్రాంతాలను, పులిచింతల పోలీస్ చెక్ పోస్ట్ ను, మాదిపాడు చెక్ పోస్ట్ ను సందర్శించారు. మాదిపాడు, పులిచింతల చెక్ పోస్టుల వద్ద నిఘా పెట్టాలని ఆదేశించారు. వేరే రాష్ట్రాల నుంచి మద్యం రానివ్వకుండా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. గ్రామంలో నాటు సారా లేకుండా చేయాలని ఎస్ ఈ బి వినయ్ కుమార్ కు సూచించారు.

మంగళగిరిలో విద్యుత్ కు అంతరాయం

ప్రజాశక్తి-మంగళగిరి

విద్యుత్ స్తంభాల ఏర్పాటు, 33/11 కేవీ మరమ్మతులు, నిమిత్తం మంగళవారం మంగళగిరిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడ నుంది. స్థానిక గౌతమ బుద్ధ రోడ్డు, కోనేరు, డిగ్రీ కాలేజ్ బ్యాక్ సైడ్, చిన్న పంజా వీధి, ఎన్సీసీ రోడ్డు, హుస్సేన్ కట్ట, భార్గవపేట ఏరియాల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 11:30 గంటల వరకు, బైపాస్ రోడ్, రత్నాల చెరువు ఏరియాలలో మధ్యాహ్నం 3గంటల నుండి 4గంటల వరకు విద్యుత్ సరఫరాలో అం తరాయం కలుగుతుందని మంగళగిరి విద్యుత్ శాఖ డీఈఈ సత్యనారాయణ తెలిపారు.

బహిరంగ ప్రకటన 26-9-2023

నా క్లయింటు అయిన గుంటూరుజిల్లా, సాయినగర్ కాలనీ, 1వ లైన్, ఐతానగర్, తెనాలి. డోర్ నెం. 4-17 (ప్లాట్ నెం.17) కాపురస్తులైన వళ్ళెం బాల ఆంజనేయులు తండ్రి చెన్నయ్య గారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా తెనాలి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 7406/2011గా రిజిష్టరు కాబడిన లింకు దస్తావేజు ద్వారా తెనాలి పట్టణం, ఐతానగర్‌లోని తన తండ్రిగారు దఖలు పరచిన ఆస్థికి సంబంధించిన లింకు డాక్యుమెంట్ ఒరిజినల్ డాక్యుమెంట్ లింకు దస్తావేజులను ఫొటోస్టాట్ తీయించుకొను నిమిత్తం తెనాలి కొత్తపేటలో జిరాక్స్ షాపు వద్ద నుండి ఇంటికి వచ్చుచుండగా లింక్ దస్తావేజు నెం. 7406/2011ను పోగొట్టుకొనియున్నాడు. వెరిటాస్ ఫైనాన్స్ తెనాలి బ్రాంచి వారి నుండి నా క్లయింటు ఋణము తీసుకొనుటకు ప్రయత్నము చేయుచున్నాడు. ఒరిజినల్ దస్తావేజు లింకు డాక్యుమెంట్ పోయినందున సర్టిఫైడ్ కాపీని బ్రాంచికి ఇచ్చుచున్నాడు. కావున లింక్ దస్తావేజు నెం. 7406/2011 ఎవరికైనా దొరికినచో లేదా తెలిసిన యెడల నా క్లయింటు చిరునామాకు గానీ, అడ్వకేటుగారికి గానీ తెలియజేయగలరు.

రుద్రపాటి రత్నపాల్
అడ్వకేట్, నోటరీ,
లంకావారివీధి, కొత్తపేట.
తెనాలి. సెల్ : 9346368595

IN TEH COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE : DHONE
O.S.NO.32/2023

S.M.A Jabeel Basha,
S/o S.M.A Sukur,
R/o H.No.6/21, Kothapeta,
Dhone town and mandal.
Nandyal (Dt). ...Plaintiff

V/s

T.Yesaiah S/o T.Devaiah
working as TECH-II, SSE/E/M/O,
Electrical Department, at Thummalachervu
Railway Station, Piduguralla Mandal,
Gunturu District. ...Defendant

సమను ప్రకటన

పై దావా నందు Plaintiff తన Cheque Amount రాబట్టుకొనుటకు పై కోర్టు నందు పై దావా వేసియున్నారు. పై దావా 18-10-2023వ తేదిన పై కోర్టు నందు వాయిదా కలదు. కావున Defendant అయిన మీరు 10:30 గంటలకు స్వయంగా కాని Advocate ద్వారా కాని పై కోర్టు నందు హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడం జరుగునని తెలియజేయడం అయినది.

By Court Order

వాయిదా తేది : 18-10-2023

G.Madhusudhana Rao,
Advocate for Plaintiff
Dhone, Nandyal Dist.
Cell : 9441733503

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా గుంటూరుజిల్లా, తెనాలి పట్టణం, నందులపేట, ఎన్‌విఆర్ ఎరుకల కాలనీ, డోర్‌నెం. 4-29-64, వార్డు నెం.12, బ్లాక్ నెం.8, లేజెట్ నెం.88, టి.ఎస్.నెం. 500/2, ప్లాట్ నెం.43, ఆర్‌సి నెం. 1292/95 ప్రకారం అసైన్డ్ గా గల ఆస్థి నా పేరున ఉన్నది. దీనిలో క్రయవిక్రయాలు చెల్లవు. ఈ ఆస్థికి హద్దులు : తూర్పు : గరిక సామ్రాజ్యం, పడమర : రోడ్డు, ఉత్తరం : దేవరకొండ త్రివిక్రమరావు, దక్షిణం : రోడ్డు

ఇట్లు
దేవరకొండ కోటేశ్వరరావు,
తండ్రి వెంకటేశ్వర్లు,
తెనాలి. సెల్ : 9553002504

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం. 35/2023

కెనరాబ్యాంకు (పూర్వం సిండికేట్ బ్యాంక్), ములుకుదురు బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ సీనియర్ మేనేజర్, ములుకుదురు గ్రామం, పొన్నూరు మండలం, గుంటూరుజిల్లా. .... వాది

ఎదిరి

1. మేడా ప్రతాప్‌రెడ్డి
2. భోగిరెడ్డి నాగకుమారి ... ప్రతివాదులు

టు
ప్రతివాదులు

1) మేడా ప్రతాప్‌రెడ్డి S/o రమణారెడ్డి, డోర్ నెం. 17-6-34/బి, సిహెచ్.నరసింహస్వామి రోడ్, హిందువు, వయస్సు 33 సం॥లు, కూరగాయల వ్యాపారం, సాకిన్ (డోర్ నెం. 16-3-6/2), ముబారక్ నగర్, 21వ వార్డు, పొన్నూరు పట్టణం, గుంటూరుజిల్లా.

2) భోగిరెడ్డి నాగకుమారి, భర్త : భోగిరెడ్డి రామిరెడ్డి, హిందువు, వయస్సు 43 సం॥లు, వ్యాపారం, సాకిన్ : డోర్ నెం. 2-4-12, మొల్లావారి వీధి, 4వ లైన్, పొన్నూరు పట్టణం, గుంటూరుజిల్లా.

పై నెంబరు గల దావాలో వాది, ప్రతివాదుల నుండి లోను బాకీ వసూలు నిమిత్తమై దావా దాఖలు చేయగా సదరు దావాలో వాది ప్రతివాదులకు గాను శ్రీ కోర్టువారి ద్వారా నోటీసులు పంపినను ప్రతివాదులు గ్రామంలో వుండి కూడా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సదరు ప్రతివాదులపై శ్రీ కోర్టువారు సబ్‌స్టిట్యూట్ సర్వీసెస్ / పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని ది. 29-9-2023కి వాయిదా వేసినారు. ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షంలో తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 29-9-2023

ఇట్లు
దేవరపల్లి కోటేశ్వరరావు, బి.ఎ., ఎల్ఎల్‌బి.,
పొన్నూరు, **అడ్వకేట్, పొన్నూరు.**
తేది: 23-9-2023 **సెల్ : 93470 73492.**

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో కరస్పాండెంట్ తదితరులు

రాష్ట్రస్థాయి పోటీలకు నిర్మల విద్యార్థులు

ప్రజాశక్తి - వినుకొండ : గుంటూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ టోర్నమెంట్ అండ్ సెలక్షన్ ఆదివారం నిర్వహించగా వినుకొండ పట్టణంలోని నిర్మల ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు మొదటి స్థానాన్ని సాధించినట్లు టోర్నమెంట్ కార్యదర్శి శంకర్రావు సోమవారం తెలిపారు. బాల్‌బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలకు సాయికుమార్, రోహిత్, షాకీర్‌బాష, జగదభిరామ్ అర్హత సాధించినట్లు తెలిపారు. ఈనెల 30వ తేదీ నుండి వచ్చేనెల 2వ తేదీవరకు నంద్యాల జిల్లా మహానందిలో జరిగా రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటా రన్నారు. వీరిని కరస్పాండెంట్ దేనిస్ సుప్రియ, సిస్టర్ క్యాస్పర్, హెచ్‌ఎం సిస్టర్ రాణి, చిన్ని సిస్టర్, కోచ్ జోనా నాయక్, పిఇటిలు శ్రీనివాస్, అశోక్, వంశి అభినందించారు.

పిడుగురాళ్లలో నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : స్థానిక ఆర్టీసీ డిపోలో మంగళవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తామని డిపో మేనేజర్ ముక్తేశ్వరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ప్రజలు సంప్రదించాలని, ఆర్టీసీ సర్వీసులపై వారికున్న సందేహాలు, సలహాలను 9959225430 నంబర్‌కు ఫోన్ చేసి చెప్పొచ్చని పేర్కొన్నారు.

ఏలూరులో కొచ్చర్ల విద్యార్థి మృతి

ప్రజాశక్తి-ఈపూరు: మండలంలోని కొచ్చర్లకు చెందిన ఐనాల రత్తయ్యకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా వారిలో పెద్ద కుమారుడైన అయినాల వెంకట శివలక్ష్మి నారాయణ (22) రైలు కిందపడి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. లక్ష్మీనారాయణ ఏలూరు సమీపంలో ఓ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతు న్నాడు. రైలు కిందపడటంతో లక్ష్మీనారాయణ శరీర భాగాలు ముక్కలుగా విడిపోయాయని, మృతికి కారణాలు తెలియ రాలేదని బంధువులు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం ఏలూరు నుండి మతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.

మా స్థలాలను ఆక్రమించే కుట్ర

ప్రజాశక్తి - మాచర్ల : తాము నివాసం ఉంటున్న స్థలాలను ఆక్రమించేందుకు కొందరు యత్నిస్తున్నారని, తమకు రోణ కల్పించాలని పట్టణంలోని ఎర్రగడ్డ కాలనీ వాసులు తహశీల్దార్ హుస్సేన్‌ను వేడుకున్నారు. 20 ఏళ్ల కిందట పిన్నెల్లి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎర్రగడ్డ కాలనీని ఆను కొని ఉన్న చెంచు, యానాది కాలనీ సమీపంలో దాదాపు 30 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారని, వాటిల్లో ఇళ్లేసుకుని తాము జీవిస్తున్నామని చెప్పారు. ఇంటి పన్ను చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఎవరో వచ్చి ఆ స్థలాలు వారివంటూ దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు. తహశీల్దార్ స్పందిస్తూ వారిని పిలిపించి మాట్లాడతామన్నారు. కార్యక్రమంలో బి.నాసరమ్మ, యు.శివమ్మ, మంగమ్మ, గోవిందమ్మ, గురవమ్మ పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సమస్యను చెబుతున్న పేదలు

పైర్లేయక రైతులు.. పనుల్లేక కూలీలు..

- కరువు పరిస్థితులపై తహశీల్దార్లకు రైతు, కౌలురైతు సంఘాల వినతి
- నీటి విడుదలపై ప్రణాళిక విడుదల చేయాలని, కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని డిమాండ్

ప్రజాశక్తి-ముప్పాళ్ల

వర్షాభావం కారణంగా మండలంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని, ఆరు తడి పంటల సాగుకైనా ప్రభుత్వం నీటి ప్రణాళికను ప్రకటించాలని రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి బాలకృష్ణ కోరారు. ఈ మేరకు తహశీల్దార్ భవానీ శంకర్‌కు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ సాగర్ ఆయకట్టులో ఖరీఫ్ సీజన్ ముగిసి రైతులు తీవ్ర అందోళనలో ఉన్నారన్నారు. ఆరుతడి పంటలకు నీటిని విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంకా విడుదల చేయలేదని అన్నారు. వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్న రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోయారని, వారిని ఆదుకోవాలని విన్నవించారు. పైర్లు వేయని పొలాలకు వాతావరణ బీమాను వర్తింపజేయాలని, రబీలో సాగుచేసే పైర్లకు రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు కె.సాంబశివరావు, జి.జాలయ్య, కె.నాగేశ్వరరావు, టి.అమరలింగేశ్వరరావు, నరసింహారావు, కె.ప్రభాకర్, పి.సైదాఖాన్, టి.బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నకరికల్లు

సాగు భూముల్లో పంటలేయక కూలీలకు పనులు తగ్గాయని, ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పనులు కల్పించాలని సిపిఎం, రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలిపి తహశీల్దార్ నగేష్‌కు వినతిపత్రం ఇచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి జి.పిచ్చారావు మాట్లాడుతూ ప్రభుత్వం సాగర్ నీటి జలాలు విడుదల చేయకపోవడం, వర్షాలు పడకపోవడం వల్ల మండలంలో సుమారు 70 శాతం భూములు బీళ్లుగా ఉన్నాయన్నారు. మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. కౌలురైతులు, రైతుల రుణాలను మాఫీ చేయాలన్నారు. రబీ సీజన్లో సాగు కోసం నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఇ.అప్పిరెడ్డి, నాయకులు ఇ.లక్ష్మారెడ్డి, జి.వెంకటరమణ, ఎస్.రామాంజనేయ నాయక్, జి.ఏడుకొండలు, షేక్ లాల్, ఎ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

ప్రజాశక్తి - రొంపిచర్ల

మండలంలో ఖరీఫ్‌లో 20 వేల ఎకరాలకు సాగవ్వాల్సి ఉన్నా ఇప్పటికీ వెయ్యి ఎకరాల్లోనే పైర్లు వేశారని, వర్షాల్లేక, ఖరీఫ్ సీజన్ ముగుస్తున్న తరుణంలో వ్యవసాయమే ప్రశ్నార్థకంగా మారిందని కౌలురైతు సంఘం నాయకులు ఆవేదన వెలిబుచ్చారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముందుగానే కౌలు చెల్లించిన కౌల్దార్లు ఇప్పుడు ఏ పంటలేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, మండలంలో ప్రధాన సాగు అయిన వరికి సాగర్ జలాలు ఇవ్వబోమని ప్రభుత్వం ప్రకటించిన దృష్ట్యా రబీ పంటలైన మిర్చి, మొక్కజొన్న, అపరాల సాగుకు నీటి ప్రణాళిక ప్రకటించాలని కోరారు. కూలీలకు పనుల్లేని నేపథ్యంలో వారికి కరువుభత్యం ఇవ్వాలని, రైతులు, కౌలురైతుల రుణాలను మాఫీ చేయాలని కోరారు. సాగర్ కాల్వలకు నీరు విడుదల చేసినా మేజర్, మైనర్ కాల్వలన్నీ గడ్డితో ఉన్న దృష్ట్యా చివరి పొలాలకు నీరందే పరిస్థితి లేదని, కాల్వలలకు వెంటనే మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు అంజిరెడ్డి, బి.నాగేశ్వరరావు, ఎస్.వెంకటేశ్వరరాజు ఉన్నారు.

కుటుంబాలు గడవడం కష్టమైంది

ఆరు నెల్లుగా జీతాల్లేక క్రోసూరు పంచాయతీ పారిశుధ్య కార్మికుల ఆవేదన

ప్రజాశక్తి - క్రోసూరు

ఆరు నెలలుగా వేతనాల్లేక అల్లాడుతున్నా పట్టించుకోవటం లేదని మండల కేంద్రమైన గ్రామపంచాయతీ కార్మికులు వాపోయారు. ఈ మేరకు సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యాక్షులు జి.రవిబాబు ఎదుట సోమవారం వారి ఆవేదనను వెళ్లబోసుకున్నారు. ఇతర గ్రామాల నుండి తాము పనులకు వస్తున్నామని, కుటుంబాలు గడవడమే కష్టమైందని, పైగా రోజుకు రూ.40 ఛార్జీలకు ఖర్చవుతున్నాయని చెప్పారు. 5వ తేదీలోపు వేతనాలు ఇస్తే డ్వాక్రా రుణాలతోపాటు ఇతర ఖర్చులకూ గడుస్తుందన్నారు. నెలల తరబడి జీతాలివ్వకపోవడంతో డ్వాక్రా రుణాల చెల్లించలేక పోతున్నామని, నలుగుర్లో అబాసుపాలవుతున్నామని వాపోయారు. రవిబాబు మాట్లాడుతూ కార్మికులకు పెండింగ్ వేతనాలను ఇవ్వకుంటే ఆందోళన చేస్తామని చెప్పారు. అనంతరం దీనిపై పంచాయతీ కార్యదర్శి నాయక్‌కు విన్నవించారు. రేపటిలోగా ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని ఆయన సమాధానం ఇచ్చారు. మాట నిలబెట్టుకోకుంటే మరుసటి రోజు నుండే విధులు ఆపేసి నిరసనకు దిగుతామని రవిబాబు, కార్మికులు చెప్పారు.

రవిబాబుకు సమస్యలు చెబుతున్న కార్మికులు

పల్నాడులో రెండు కేంద్రీయ విద్యాలయాలు

ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

నరసరావుపేట పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల్లో కేంద్రియ విద్యాలయాలు ఏర్పాటు కావాలన్నదే లక్ష్యమని, కేంద్రీయ విద్యాలయాలు అందుబాటులోకి వస్తే విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన జారీ చేశారు. పల్నాడు జిల్లాలోని రొంపిచర్ల, మాచర్ల మండలం తాళ్లపల్లిలో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు ఎంపీ పేర్కొన్నారు. ప్రస్తుతం చిలకలూరిపేట, సత్తెనపల్లిలో కేంద్రీయ విద్యాలయాలు నడుస్తున్నాయి. చిలకలూరిపేట కేంద్రియ విద్యాలయం తాత్కాలిక తరగతి గదుల్లో (చుండి రంగనాయకులు కళాశాల, గణపవరం లో) కొనసాగుతుండగా ఇర్లపాడు వద్ద నూతన భవనం నిర్మాణ పనులు జరుగుతున్నాయి. సత్తెనపల్లి కేంద్రియ విద్యాలయానికి నందిగామ అడ్డ రోడ్‌లో నూతన భవనం నిర్మించారు.

పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలుంటే చెప్పండి

ప్రజాశక్తి - మాచర్ల

పోలింగ్ కేంద్రాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ప్రత్యేక సమావేశం సోమవారం జరిగింది. నియోజకవర్గంలో ఉన్న 1 నుండి 299 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అభ్యంతరాలుంటే తెలపాలని అధికారులు కోరారు. తమకు అందిన, తమ పరిశీలనలో గుర్తించిన పోలింగ్ కేంద్రాలను హేతుబద్ధీకరించేందుకు నిర్ణయిస్తామని అధికారులు వివరించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు, రాజకీయ పార్టీల నాయకులు, అన్ని మండలాల తహశీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మెడికల్ షాపుల్లో తనిఖీలు

ప్రజాశక్తి - మాచర్ల

నిబంధనలు ప్రకారం మెడికల్ షాపులను నిర్వహించాలని డ్రగ్ ఇన్‌స్పెక్టర్, డిడిసిఒ డి.సునీత సూచించారు. పట్టణంలో పలు మెడికల్ షాపులను ఆమె సోమవారం తనిఖీ చేశారు. నిబంధనలను ఉల్లఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చర్యలు : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో దోమలు, కలుషిత నీటి వలన సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేలా క్షేత్రస్థాయి వైద్య సిబ్బందితో విస్తత స్థాయిలో ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ నుండి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, వైద్యరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ పై ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఏపీఎంలు, సీడీపీఓలు, సూపర్వైజర్లు, పంచాయితీ రాజ్, మున్సిపల్ ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల పరిధిలో క్షేత్రస్థాయి వైద్య సిబ్బందితో గ్రామాల్లో, పట్టణాల్లో సరఫరా చేస్తున్న త్రాగునీటి నమూనాల పరీక్షలు నిర్వహించాలని, కలుషిత నీరు గుర్తిస్తే సంబంధిత అధికారులతో వెంటనే సమస్యను పరిష్కరించేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు సోకిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించటంతో పాటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో 10 సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న బాలికలకు రక్తపరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించి, రక్తహీనత ఉన్న వారికి వైద్యసేవలతో పాటు పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకునేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అంగన్వాడీ కేంద్రవాలలో పిల్లందరూ క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకునేలా పర్యవేక్షించాలని, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల గ్రోత్ మానిటరింగ్ ర్యాండమ్ తనిఖీ, టేక్ హోమ్ రేషన్ తీసుకుంటున్న బాలింతలు, గర్భిణీల వివరాల వెరిఫికేషన్ ను సీడీపీవోలు వెంటనే పూర్తి చేయాలన్నారు. రక్తహీనత ఉన్న విద్యార్థులు పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఖచ్చితంగా తీసుకునేలా క్షేత్రస్థాయిలో పాఠశాలలను సందర్శించి ప్రధానోపాధ్యాయులతో ఎంఈవోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పాఠశాలలో నాడు నేడు ద్వారా జరుగుతున్న మౌలిక సౌకర్యాల అభివద్ధి పనులు వెంటనే పూర్తి చేసి బిల్లులను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణబాబు, ఐసీడీఎస్ పీడీ మనోరంజని, డీఈఓ శైలజ, సమగ్ర శిక్ష ఏపీసీ విజయలక్ష్మీ పాల్గొన్నారు.

రివర్స్ పిఆర్సీని రద్దు చేయాలి

విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర చైర్మన్ పి.సుదర్శన్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

విద్యుత్ రంగంలో రివర్స్ పి.ఆర్.సిని రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర చైర్మన్ పి.సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర ప్రాంతీయ సదస్సును యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జల్లెడ రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ఉద్యోగ సంఘాలతో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న వేతన ఒప్పందంతో రాష్ట్రంలోని ఏ ఒక్క కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికుడు కానీ, ఉద్యోగులకుగానీ న్యాయబద్ధంగా లేదని అన్నారు. పిఆర్సితో ఉద్యోగులు, కార్మికుల్లో మెరుగైన వేతనం పొందచ్చనే భావన గతంలో ఉండేదని ఈ పిఆర్సి తర్వాత ఉద్యోగులను, కార్మికులను ప్రభుత్వం వేతన బానిసలుగా తయారు చేస్తుందని అన్నారు. వేతనాలు పెరగకపోగా హక్కులన్నీ కాలా రాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మరో దశ పోరాటానికి కార్మికులు, ఉద్యోగులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్ట్రగుల్ కమిటీ వైస్‌చైర్మన్ కట్టా నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో 25 వేల మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు ఈ ఒప్పందం పూర్తిగా నష్టదాయకం అన్నారు. ట్రాన్స్కో లో అమలు జరుపుతున్న 10 సంవత్సరాల సర్వీసు ఇంక్రిమెంట్‌ను రద్దు చేయటం కార్మికుల హక్కులను కాలరాయటమేనన్నారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి సూరిబాబు మాట్లాడుతూ ఇప్పటివరకు విద్యుత్ రంగంలో ఏ ఒక్క హక్కు సాధించుకున్నా, అది కేవలం పోరాటాల ద్వారానే సాధ్యమైందన్నారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ నేరుగా సంస్థ జీతాలు ఇవ్వాలని, పీస్ రేట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హామాలి, మీటర్ రీడర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. విద్యుత్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గురుబ్రహ్మం మాట్లాడుతూ విద్యుత్ రంగంలో జరిగే పోరాటాలకి కార్మికులందరూ సన్నద్ధం కావాలని, పిఆర్సి రద్దయ్యే వరకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర నాయకులు వీరాంజనేయులు, ఏ రాజేంద్రప్రసాద్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి లక్ష్మణరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి. పవన్,జి నాగరాజు నాయకులు రాం ప్రభాకర్, రాంబాబు, గణపతి, గంగాధర్, స్టాలిన్, సాయిరాం పాల్గొన్నారు.

భూ యజమానితో సంబంధం లేకుండా రుణాలివ్వాలి

తహశీల్దార్ కార్యాలయాల వద్ద రైతు సంఘం ధర్నాలు

ప్రజాశక్తి-తాడేపల్లి, తాడేపల్లి రూరల్ : భూ యజమానితో సంబంధం లేకుండా బ్యాంకర్లు డైరెక్టుగా కౌలు రైతులకు రుణాలివ్వాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో ఎంటిఎంసి పరిధిలోని తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ రైతుల పంట పొలాల మీద మోటార్లకు విద్యుత్ నిరంతరాయంగా ఎటువంటి కోతలు లేకుండా పగలు తొమ్మిది గంటలు అందించాలని కోరారు. రైతు గుర్తింపు కార్డులు ఆధారం చేసుకుని బ్యాంకు రుణాలు, సబ్సిడీలు ఇవ్వాలని, ఉపాధి హామీ పథకంలో వంద రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల జీవనోపాధికి ప్రతి కుటుంబానికి సంవత్సరానికి రూ.20 వేలు ఆర్థిక సాయం అందించాలని కోరారు. రైతులు, కౌలు రైతులకు రూ.2 లక్షల వరకు రుణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. దేవదాయ, ధర్మాదాయ భూములను సాగు చేసుకుంటున్న పేద కౌలు రైతులందరికీ వేలం పాటలు లేకుండా కొద్దిమేర కౌలు వసూలు చేయాలని, కొండవీటి వాగు ముంపుకు గురవుతున్న పంటలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుంటూరు ఛానల్ పొడిగింపుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. అనంతరం తాడేపల్లి తహశీల్దార్ నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు టి.వెంకటరెడ్డి, కె.వెంకటేశ్వరరావు, ఎం.శ్రీనివాసరెడ్డి, ఎస్కె పీరూ సాహెబ్, టి.బక్కిరెడ్డి, వీరాస్వామి, గోపాలరావు, పి.సుబ్బారావు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో ధర్నా

పెదనందిపాడులో వినతి


దుగ్గిరాలలో వినతి

మంగళగిరి మండలంలో

ప్రజాశక్తి - దుగ్గిరాల : కౌలు రైతులు రైతుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక తహసిల్దార్ కే మల్లీశ్వరికి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బై రగాని శ్రీనివాసరావు, నాయకులు మన్నవ నాగమల్లేశ్వరరావు, జెట్టి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడురూరల్

పెదనందిపాడు తాసిల్దార్ కార్యాలయంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో రైతులు, కౌలు రైతులు అప్పుల్లో కూరుకు పోయారని ప్రభుత్వం ఒక్కొక్క రైతుకు రూ. రెండు లక్షల చొప్పున రుణాలు రద్దు చేయాలని, .పాడి రైతులకు లీటరకు నాలుగు రూపాయల చొప్పున బోనస్ విడుదల చేయాలని. గుంటూరు ఛానల్ పొడిగింపు పనులకు నిధులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కొత్త శివనాగేశ్వరరావు, ముద్దనవెంకటేశ్వర్లు. జంపని రామారావు, బండి భోగేశ్వర రావు. ఆళ్ల భాస్కరరావు కొలగాని బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : వ్యవసాయ బోర్ల కు మీటర్లు బిగించాలనే ప్రభుత్వ నిర్ణయం సరైనది కాదని వెంటనే విరమించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మంగళగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆళ్ల సాంబిరెడ్డి, మొసలి పకీరయ్యా, గాదె గోపాలరెడ్డి, భీమిరెడ్డి కోటేశ్వరి, కారుమూరు గోపాలరెడ్డి, దోస పాటి వెంకట నరసింహారావు, గాదె మాధవరెడ్డి, మేడా శివయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఫార్మసిస్టు దినోత్సవం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయ ఫార్మసీ కళాశాలలో సోమవారం ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్య వక్తగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ డి శారద "ఫార్మసిస్ట్ ఇన్ పబ్లిక్ హెల్త్ అండ్ డిజైన్ ప్రివెన్షన్ " అనే అంశంపై ప్రసంగించారు. ప్రొఫెసర్.బి. కరుణ , రిజిస్టర్ మరియు గౌరవ అతిథిగా ప్రొఫెసర్ కె సునీత ఓ ఎస్ డి ఫార్మసీ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రమీల రాణి సభకు అధ్యక్షత వహించి గత 13 సంవత్సరాలుగా కళాశాలలో సేవలు అందిస్తున్న ఫార్మసిస్టు ఈ పద్మజని సన్మానించారు.

చలపతి ఫార్మసీలో

ప్రజాశక్తి-గుంటూరు : చలపతి ఫార్మసీ కాలేజి పూర్వ విద్యార్థుల సంఘం, జన ఔషధి, ఐఎస్‌పిఒఆర్-ఇండియా, అమరావతి చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో 'ఫార్మసీ ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేస్తుంది' అనే అంశంపై వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు ప్రభుత్వ ప్రజావైద్యశాల, నాట్కో సెంటర్ ఆంకాలజీ డాక్టర్ టి.శివరామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరల్డ్ ఫార్మశిస్టు డే అనేది ఫార్మశిస్ట్ ఆరోగ్య రంగంలో చేసే ముఖ్యమైన సహకారాన్ని గుర్తించి, గౌరవించటానికి జరుపుకుంటామని చెప్పారు. ఫార్మశిస్టులు ఔషధ నిర్వహణలో అధిక శిక్షణ పొందిన ఆరోగ్య సంరక్షణ నిపుణులు అని కొనియాడారు. విద్యార్థులకు ఈ సందర్భంగావివిధ రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు బహుమతులు అందచేశారు.

ఎఎస్‌ఎన్ ఫార్మసీ కళాశాలలో

ప్రజాశక్తి -తెనాలి : స్థానిక బుర్రిపాలెం రోడ్డు లోని ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాలలో ప్రపంచ ఫార్మసీ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఎపిఎఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఫార్మసిస్యూటికల్ ఫెడరేషన్ ఇచ్చిన 'ఫార్మసిస్ట్ స్ట్రెక్తెనింగ్ హెల్త్ సిస్టమ్స్' నినాదంతో నిర్వహించిన వేడుకలకు ప్రిన్సిపల్ డాక్టర్ కె వెంకట రమణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి కిరణ్మయి మాట్లాడుతూ రోగికి ప్రాణం పోసేది వైద్యులైతే, ఆ వైద్యానికి అనుగుణంగా మందులు పంపిణీ చేసేది ఫార్మసిస్ట్ అని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో ఫార్మసీ మొదటి,నాలుగవ సంవత్సరం విద్యార్థినులు డి జ్ఞానేశ్వరి ప్రథమ , రెండవ బహుమతిని తేజస్విని, కిరణ్మయి కైవసం చేసుకున్నారు. డాక్టర్ కిరణ్మయిని కళాశాల తరపున సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వై ఫణికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మలినేనిలో ..

ప్రజాశక్తి-గుంటూరు : పుల్లడిగుంటలోని మలి నేని పెరుమాళ్ల ఫార్మసీ కాలేజిలో సోమవారం ప్రపంచ ఫార్మశిస్టు దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నాచురోపతి(ఎన్ఐఎన్) వారి సౌజన్యంతో 'రోగాముక్త భారత్' అనే అంశంపై నిర్వహించి సెమినార్‌లో డాక్టర్ ఉమాసుందరి, డాక్టర్ జ్ఞానదీప్ ప్రసంగించారు. అనంతరం అవయవదానంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కళాశాల చైర్మన్ పెరుమాళ్ళ, డైరెక్టర్ డి.శ్రీనివాసరావు, ఫార్మసీ కాలేజి ప్రిన్సిపాల్ జి.సుధాకర్‌రావు, హెచ్ఒడి జి.రాజేష్ పాల్గొన్నారు.

అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

● 'జగనన్నకు చెబుదాం'లో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ రవి శంకర్‌రెడ్డి

అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జగన్నన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలు సకాలంలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని పల్నాడు ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు అందాయన్నారు. జగనన్నకు చెబుదాం కు వచ్చిన ప్రజలకు నరసరావుపేట పట్టణానికి చెందిన ఎన్.డి అరుణ్ కుమార్ (గురు మొబైల్స్)గ ఉచిత అన్నదాన కార్ర్యమానికి సహాయం అందించారు. పల్నాడు జిల్లా అధికారులు, ఆర్గనైజర్లు బచ్చు వెంకట సత్య నారాయణ, శ్రీ పాల్వది మధుసూదనరావు, చిన్ని వెంకట శ్రీనివాసరావు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి(అడ్మిన్) ఆర్. రాఘవేంద్ర, ఏఆర్ అదనపు ఎస్పి డి రామచంద్రరాజు, క్రైమ్ అదనపు ఎస్పీ ఎస్.కె చంద్రశేఖర్, డీఎస్పీలు కె.వి మహేష్, పల్లపు రాజు, బి.ఆదినారాయణ ,రవిచంద్ర, సీఐలు,ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

జొన్నలగడ్డ గ్రామం నరసరావుపేట మండలం నకు చెందిన చట్టు బ్రహ్మం అను వ్యక్తి తన పొలంలో మొక్కజొన్న పంట వేయగా ప్రక్కనే పొలం కలిగి ఉన్న వ్యక్తి జొన్న పంటను ట్రాక్టర్ తో దున్ని వేసిన రైతుపై చర్యలు తీసుకోని న్యాయం చేయాలని వేడుకున్నారు. రాజుపాలెం కు చెందిన ఈపూరి వెంకటేశ్వర్లు తన ఇద్దరి మగ పిల్లలకు పొలం సమానంగా పంచి ఇచ్చి అతను కొంత పొలం ఉంచుకున్నట్లు అయితే ఆ పిల్లలిద్దరూ పొలానికి నీళ్ళు ఇవ్వకుండా ఇబ్బంది పెడు తున్నారని వారిని పిలిపించి పొలానికి నీళ్ల ఇప్పించాలని విన్నవించారు. కారంపూడి మండలానికి చెందిన ఒక మహిళ వివాహ సమయంలో రూ 1 లక్ష డబ్బులు ఇవ్వగా త్వరలో తిరిగి ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వకుండా స్థలం ఇస్తానని ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని న్యాయం చేయాలని ఎస్పీ ఫిర్యాదు చేశారు.

బజాజ్ ఫైనాన్స్ వేధింపులపై ఫిర్యాదు

బజాజ్ ఫైనాన్స్ లో తీసుకున్న లోను చెల్లించలేక పోవడంతో కంపెనీ ప్రతినిధులు దాడి చేసి దుర్భాష లాడు తున్నారని, మానసికంగా హింసి స్తున్నా రని పట్టణంలోని షాలెం నగర్ కు చెందిన షేక్ కరిముల్లాహ్ ఫిర్యాదు చేశారు. సమయం ఇస్తే లోను చెల్లిస్తానని, ఆ దిశగా పరిష్కారం చూపాలని ఫిర్యాదు చేశారు.

చెక్క పని కొచ్చి బంగారం చోరీ

తన ఇంటికి చెక్క పని చేసేందుకు వచ్చిన వ్యక్తి తన మెడలో బంగారు 8 సేవర్ల బంగారు ఆభరణాన్ని అప హరించాడని, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా తనకు న్యాయం జరగలేదని నరసరావుపేటకు చెందిన వద్ధురాలు కాసా నాగేంద్రమ్మ ఫిర్యాదు చేశారు. పెనుగులాటలో ఆభరణం విరిగి 1 సవరు బంగారం మిగిలిందని దీనిపై 1వ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు 5 సవర్లను రికవరీ చేసి కోర్టు ద్వారా 2.5 సవర్ల బంగారం ఇచ్చారని మిగతా బంగారం వివరాలు తెలియడం లేదని అన్నారు. ఏడాదిన్నరగా పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరక్కపోవడంతో పలు మార్లు ఎస్పీ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేశానని చెప్పారు.

ఉద్యోగం పేరిట మోసం చేశారు

ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ 2 లక్షలు తీసుకొని ఒత్తిడి చేయడంతో రూ 50 వేలు వెనక్కి ఇచ్చాడని మిగిలిన డబ్బులు ఇవ్వకుండా ఉద్యోగం ఇప్పించకుండా 2 ఏళ్లుగా మోసం చేస్తున్న ఎపి ఫస్ట్ జాబ్ కన్సల్టెన్సీ యజమాని వెంకటేశ్వర్లు పై చర్యలు తీసుకోవాలని న్యాయం చేయాలని ఈపూరు మండలం గోపువారిపాలెం గ్రామానికి చెందిన బిటెక్ చదివిన యువకుడు నిరుద్యోగి జొన్నలగడ్డ భాస్కరరావు ఫిర్యాదు చేశారు. తన స్నేహితుల ద్వారా అతనికి డబ్బు ఇచ్చానని స్నేహితులు కూడా మోసపోయా రని తాను వ్యవసాయ కుటుంబానికి చెందిన వాడినని న్యాయం చేయాలని ఫిర్యాదు.

బాకీ డబ్బులివ్వట్లేదు

సమీప బంధువు సోదరుడు భద్రయ్య ఇవ్వాల్సిన బాకీ డబ్బులు ఇవ్వ కుండా మోసం చేశాడని ఇదేమని ప్రశ్నిస్తే సోదరుని కుమారుడు బాపట్ల జిల్లా బల్లికురవ మండలం ఎస్.ఐ పని చేస్తున్న ఉన్నం వేమన తనను బెదిరిస్తున్నారని కారంపూడి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన ఉన్నం హనుమంతరావు ఎస్పీకి ఫిర్యా దు చేశారు. న్యాయం చేయాలని వేడుకున్నారు.

తల్లీ,సోదరుడు ఇబ్బంది పెడుతున్నారు

మండల కేంద్రం బొల్లాపల్లిలో కుటుంబ పరంగా అయిన అప్పులు తీర్చుకొనేందుకు వారసత్వంగా తండ్రి నుండి వచ్చిన పొలాన్ని 1.43 సెంట్ల భూమిని విక్ర యించానని అయితే పొలంపై కన్నేసిన తన సోదరుడు తల్లి పొలం కొనుగోలు వ్యక్తిని పొలం లోకి రానివ్వడం లేదని పిడురాళ్లలో నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ గోసుల హను మంతరావు ఫిర్యాదు చేశారు. పొలం కొనుగోలు చేసిన వ్యక్తి తనకు డబ్బులు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు.

పొలం తాకట్టు పెడితే విక్రయించాడు

కుటుంబ ఖర్చులు కోసం వాం సత్వంగా వచ్చిన 40 సెంట్ల సాగు భూమిని 2009 లో గ్రామానికి చెందిన కంజుల సత్యనారాయణ రెడ్డి వద్ద తన పొలం తాకట్టు పెట్టి రూ.30 వేలు నగదు తీసుకున్నానని క్రోసూరు కు చెందిన చిలకా కృష్ణ చెప్పారు. 2014లో డబ్బులు చెల్లించేందుకు వెళ్లగా పొలం విక్రయించానని చెప్పాడని, ఇదేమని ప్రశ్నిస్తే కులం పేరుతో దూషించి దిక్కున్నచోట చెప్పుకోమంటున్నాడని ఫిర్యాదు చేశారు. నిశాని అయిన తనను మోసం చేశాడని, దీనిపై క్రోసూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

కుమారుడి వేధింపుల పై తల్లి, భార్య ఫిర్యాదు

ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్న కుమారుడు మరియ దాసు కు ఐదుగురు అమ్మా యిలు, ఒక అబ్బాయి. కాగా ప్రస్తుతం మరో మహిళతో వివా హేతర సంబంధం పెట్టుకొని, ఆమహిళతో కలిసి తల్లినైన తనను, భార్యను చంపాలని చూస్తున్నాడని రాజుపాలెం మండలం భోజనం గ్రామానికి చెందిన గుడిపాటి కనికరం ఆమె కోడలు స్వరూప ఫిర్యాదు చేశారు. కుమారుడి వేధింపులపై రాజుపాలెం పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేస్తే తన కోడల్ని పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారని చెప్పారు. న్యాయం జరగక పోవడంతో ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసేందుకు వచ్చానని చెప్పారు.

స్థల వివాదంలో దాడి చేశారు

స్థల వివాదంలో వితంతు మహిళ నని కూడా చూడకుండా తనపై, తన కుమారుడిపై దాడి చేసిన ప్రసాద్, నరసింహారావు, రామారావు, అచ్చుమ్మ లపై చర్యలు తీసుకోవాలని క్రోసూరు మండలం బయ్యారం గ్రామానికి చెందిన వినోదుల పద్మావతి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తమకు చెందిన 3.5 సెంట్ల స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారని అనుమానంగా ఉందని దాడి చేసిన వారిపై చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని కోరారు..

29న మహాధర్నాకు తరలిరండి

ప్రజాశక్తి - వినుకొండ

సామాజిక న్యాయం కోసం కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన విజయవాడలో చేపట్టిన మహా ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు హనుమంత్‌రెడ్డి కోరారు. ఇందులో భాగంగా సోమవారం సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నీరు కార్చే 41 సిఆర్పిసి రద్దు చేయాలని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, దళిత గిరిజనులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ను 300 యూనిట్లకు పెంచాలని, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని, కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని, అసైన్డ్ చట్ట సవరణ ఉపసంహరించి మిగులు భూములను ప్రజలకు పంచాలని, స్మశానం లో పనిచేస్తున్న కార్మికులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన వారు డిమాండ్ చేశారు. వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన వారిలో పార్టీ నాయకులు కంతేటి శివరామకష్ణ, బండి కోటయ్య, నాసర్ బి, సురభి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

టిడిపి నాయకుడు ఈగ శ్రీనివాసరావు మృతి

ప్రజాశక్తి- క్రోసూరు

మండల కేంద్రమైన క్రోసూరులోని ఎస్టీ కాలనీ కి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు, క్రీయాశీలక సభ్యులు ఈగ శ్రీనివాసరావు (47) సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.. ఈ సందర్భంగా మాజి ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. సంతాపం తెలిపిన వారిలో వెన్నా సాంబశివారెడ్డి, గుడిపాడు బాష, వేగుంట రాణి, పఠాన్ నూర్జహాన్ బేగం, నలజాల కోటి, కొండవీటి శ్రీను, మన్నెం శ్రీను, దుద్దుల యోహాను, ముస్తఫా, సత్తెటి కొండలు, చందు, పాన్నెకంటి శ్రీను, వేల్పూరు శివయ్య, కొమ్మినేని సతీష్, ఆది శ్రీను, కడప శ్రీను ఉన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి - వినుకొండ

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఎఐటియుసి దశల వారి ఆందోళనలో భాగంగా సోమవారం వినుకొండ మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు మానవహారంగా ఏర్పడి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు భూదాల చిన్న మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్, పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, ఆటో డ్రైవర్లకు, ట్రాక్టర్ డ్రైవర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ నాయకులు ఎస్.రాజు, పచ్చికొరలో ఏసు ,సాయి,ఆర్.ఏసు పాదం, కె.కోటేశ్వరావు పాల్గొన్నారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద గల యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం లో స్వర్ణోత్సవ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం యుటిఎఫ్ పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు కె. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఎన్నో సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ ముందున్న దని, అన్నారు. రీ గ్రూపింగ్ స్కేల్స్, ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీం, మున్సిపల్ టీ చర్లకు 010 పద్దు ద్వారా జీతాలు, అప్రెంటిస్ విధానం రద్దు, బదిలీల కౌన్సిలింగ్ లు సాధిం చడంలో యూటీఎఫ్ ముందు భాగంగా నిలిచిందన్నారు . అదేవిధంగా వికాసం కోసం బడి కోసం బస్సు యాత్ర తదితర ఉద్యమాలను చేపట్టిందని తెలిపారు ఈ నెల 21వ తారీకు హిందూపురం నుంచి బయలుదేరిన జాత 27వ తారీకు చిలకలూరిపేట వస్తుందని అన్నారు. అనంతరం ఒకటో తారీకు సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో విజయవాడ లో జరుగు స్వర్ణోత్సవాల ప్రారంభ సభ జరుగుతుందని, ఉపాధ్యాయులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె .తిరుపతి స్వామి చిలక లూరిపేట మండల శాఖ వి .నాగమల్లేశ్వరరావు ఏసన్న నాయక్, పట్టణ ఇన్‌ఛార్జి టి .సత్యనారాయణ, డి సాంబశివరావు, మద్దాలి రామకృష్ణ, డి .పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏపీ జెన్కోలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జునసాగర్ విజయపురిసౌత్లోని ఏపీజెన్కోలో నేడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సోమవారం తెలిపారు. ఈ శిబిరంలో గుండెకు సంబంధించిన వైద్యులు పాల్గొని పలు పరీక్షలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. శిబిరాన్ని ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని జెన్కో ఉద్యోగులు, ఎస్పీఎఫ్ సిబ్బంది, సిఎల్ఎస్, హాస్పటల్ సిబ్బంది, స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

వాటర్ డిస్పెన్సర్ బహూకరణ

ప్రజాశక్తి-అమరావతి

అమరావతి శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు సోమవారం స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా మేనేజర్ ఎస్ కిషోర్ వాటర్ డిస్పెన్సర్ను బహుకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల మంచినీటి అవసరతను గుర్తించి పాఠశాలకువాటర్ డిస్పెన్సర్న్ అందించామన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లిలోని గ్రామకంఠం, కొండ పోరంబోకు స్థలాలు, బాపనయ్యనగర్‌లోని ఇరిగేషన్ స్థలాల్లో నివాసం ఉంటున్న వారితో పాటు ఉండవల్లిసెంటర్ పిడబ్ల్యుడి వర్కుషాపు పక్కనే ఉన్న ఇళ్లకు కూడా పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం నాయకులు తాడేపల్లి తహశీల్దార్ ఎం.నాగిరెడ్డికి సోమవారం అర్జీ అందజేశారు. గత 40 ఏళ్లుగా సుమారు రెండు వేల మంది పేదలు ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్నారని తెలి పారు. పంచాయతీ అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించారని చెప్పారు. అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పట్టాలు వచ్చే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, వల్లభాపురం వెంకటేశ్వరరావు, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థినులతో దుగ్గిరాల జెడ్‌పి ప్రధానోపాధ్యాయిని, పీఈటీ

రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

ప్రజాశక్తి-దుగ్గిరాల

రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు గుం టూరు జిల్లా తర పున ఆడే జట్టుకు స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ కు చెందిన ఎం. హాదియా, ఎస్‌కె నస్రిన్ లు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ప్రధానోపాధ్యాయిని సనం పూడి శోభాదేవి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను అభినందించారు.

విద్యార్థినులకు అభినందన

ప్రజాశక్తి-ఫిరంగిపురం

గుంటూరు ఉమ్మడి జిల్లా స్థాయి ఆటల పోటీల్లో బాలికల బాల్ బ్యాడ్మింటన్‌లో ద్వితీయ బహుమతి పొందిన, రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు పొనుగుపాడు జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ నుండి ఎన్నికైన సందర్భంగా సోమవార అభినందన సభ నిర్వ హించారు. ముఖ్య అతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం నుండి యస్.ఎం.వలి పాల్గొన్నారు. బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ద్వితీయ స్థానం సంపాదించిన బాలికలను, రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎన్నికైన ఏలూరు స్రవంతి, జి. జ్ఞానేశ్వర్ ను, డ్రిల్ మాస్టర్ శ్రీనివాస రావును అభినందించారు. అనంతరం గెలుపొందిన బాలికలకు పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైన ఏలూరు స్రవంతికి, జి. జ్ఞానేశ్వర్ కు పూర్వ విద్యార్థి సంఘం నుండి రూ.2000 అందజేశారు.

నేటి నుండి 29 వరకు రైల్వే గేటు మూసివేత

ప్రజాశక్తి-మంగళగిరి

ఈ నెల 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు నిడమర్రు రైల్వే గేటు మరమ్మతులు, రోడ్డు నిర్మిస్తున్న సందర్భంగా రైల్వే గేట్ పూర్తిగా మూసివేస్తున్నట్లుగా రైల్వే అధికారులు సోమవారం తెలిపారు. ఈ విషయమై ప్రజలు సహకరించాల్సిందిగా కోరారు.

తెనాలి-దుగ్గిరాల రోడ్డు అధ్వానం

ప్రజాశక్తి-తెనాలి

'రోడ్లపై గుంతలు పూడ్చాలి..రోడ్ల నిర్మాణం చేపట్టాలి.. ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలి' అంటూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు కె.బాబుప్రసాద్ మాట్లా డుతూ తెనాలి-దుగ్గిరాల ఆర్‌అండ్‌బి రోడ్డు అధ్వానంగా ఉందని,గుంతల మయంగా మారిందని అన్నారు. ద్విచక్ర వాహనాలు సైతం ప్రయాణించలేని స్థితిలో ఉందని, ఆ రోడ్డులో బస్సులు, ఆటోల్లో ప్రయాణం చేయడం కనాకష్టంగా ఉందని అన్నారు. ముందస్తుగానే రోడ్ ట్యాక్స్ వసూలు చేసే ప్రభుత్వం రోడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. తక్షణమే గుంతలు పూడ్చి, రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమ ర్పించారు. కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక

సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసనలో ప్రజాసంఘాలు

నాయకలు బి.బ్రహ్మారెడ్డి, ఆర్.శివకృష్ణ, ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కన్నెగంటి శివశంకరరావు, ఎస్. సుబ్రహ్మణ్యం, కె.భాస్కరరావు, దుర్గాప్రసాద్, రాడ్‌బెండింగ్ యూనియన్ నాయకులు ఎం.రవికుమార్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.సాంబశివరావు, ఎస్‌డి సిరాజుద్దీన్, వి.ఆదినారా యణ, పిఎస్సార్ కృష్ణ, టి.రాములు, హబీబుల్లా పాల్గొన్నారు.

12 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు : గృహ అవసరాల కోసం కొనుగోలు చేసి, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్లను విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీల్లో గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. గుంటూరు రీజనల్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారి కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో సోమవారం విజిలెన్స్ అధికారులు నగరంలోని గోరంట్ల ప్రాంతంలో నాలుగు హెూటల్స్‌లో తనిఖీలు నిర్వహించారు. బిలాల్ బిర్యానీ హెూటల్, శశి టిఫిన్స్ అండ్ మీల్స్ హెూటల్, అమరావతి హెూటల్, శ్రీవేద స్వీట్స్ అండ్ బేకరీలో తనిఖీ చేయగా, అక్కడ గృహ అవసరాల కోసం తెచ్చిన సిలిండర్లను వినియోగిస్తున్నట్లు గుర్తించారు. ఈ తనిఖీల్లో మొత్తం12 సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకొని నిత్యావసర సరుకుల చట్టం 6-ఎ కింద కేసులు నమోదు చేయాలని

స్థానిక సివిల్ సప్లైస్ డిప్యూటీ తహశీల్దారును విజిలెన్స్ అధికారులు ఆదేశించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీహరిరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవాల ప్రారంభసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-చేబ్రోలు

యు టి ఎఫ్ స్వర్ణోత్సవాల ప్రారంభ సభ పోస్టర్లను స్థానిక ఉపాధ్యాయ భవన్ లో సోమవారం ఆవిష్క రించారు.ఈ .సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భవించి 49 సంవత్సరాలు పూర్తి చేసుకుందని అన్నారు. అక్టోబర్ 1వ తేదీన విజయవాడలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజి లో జరగనున్న స్వర్ణోత్సవాల వేడుకలకు యుటిఎఫ్ సీని యర్ నాయకులతో పాటు విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ, ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, తెలకపల్లి రవి వంటి ప్రముఖులు హాజరుకానున్నట్లు చెప్పారు. చేబ్రోలు మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. విద్యారంగ వికాసం ఉపాధ్యాయ సంక్షేమం కోసం ఎన్నో స్వతంత్ర

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఉద్యమాల్ని, ఐక్య ఉద్య మాలను యుటిఎఫ్ చేపట్టిందని అన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్ష ,ప్రధాన కార్య దర్శులు వై.రమేష్ బాబు, డి.నాగేశ్వరరావు గౌరవాధ్య క్షులు ఐ శ్రీనివాస్ రెడ్డి, సిపిఎస్ కన్వీనర్ సహదేవుడు, సీనియర్ నాయకులు మహమ్మద్ ఈసా,షేక్ సైదా, చాయానాథ వర్మ ,జిల్లా కౌన్సిలర్ రత్నశేఖర్‌బాబు పాల్గొన్నారు.

స్కోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

డాక్టర్ ఎంఎన్. బృందా ట్యూషన్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్.డి కొండలరావు ఆధ్వర్యంలో మండలంలోని నంబూరు దగ్గర మహమ్మద్ అలీ రఫత్ యానాది కాలనీలో డాక్టర్ ఎంఎస్ బృందా ట్యూషన్ సెంటర్ ప్రారంభించారు. సోమవారం ఈ ట్యూషన్ సెంటర్‌ను ఉత్తమ ఉపాధ్యా అవార్డు గ్రహీత ఈమని ప్రతాపరెడ్డి ప్రారంభించి ప్రసంగించారు. యానాది కాలనిలో జీవిస్తున్న పిల్లలు ఈ ట్యూషన్ సెం టర్‌ను ఉపయోగించుకొని చదువుకుంటారని ఆశిస్తున్నా మని తెలిపారు. పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు

నింపే లక్ష్యంతో ఈ సెంటర్ నడపడం గొప్ప విషయ మ న్నారు. చదువు ఆయుధమని, విద్యార్థులు బాగా చదువు కుని గొప్ప ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పిల్లలకు పలకలు పుస్తకాలు అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో ట్యూషన్ టీచర్ షబనా, అబ్రహం పాస్టర్, చైతన్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-ఫిరంగిపురం : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఫిరంగి పురం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని రైతుల సమస్యలపై తహశీల్దార్‌కు సోమ వారం అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు వెంగల్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్‌బికెల్లో విత్తనాలు,ఎరువులు,వ్యవసాయ యంత్రాలు, పరికరాలు ప్రభుత్వ సబ్సిడీలపై అందించిన దాఖలాలు లేవని విమర్శించారు. ఎండకు ఎండిపోతూ ఒక పక్కన ఏ పంట వేసుకోవాలనే అయోమయ స్థితిలో రైతులు ఉన్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులకు రుణమాఫీ చేస్తే కానీ ప్రస్తుతం రైతులు సాగు చేయలేరని అన్నారు. భూ యజ మాని తో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు, సబ్సిడీలను అందించాలని, కోరారు. కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు, బాల్ రెడ్డి, సిహెచ్ సాంబశివరావు, ఏ అంకమ్మ రావు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఇంటింటికి 'ఆరోగ్య సురక్ష' ప్రచారం

ప్రజాశక్తి-తెనాలి

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ఇంటింటి ప్రచారం కొనసాగుతోంది. మున్సిపల్ కమిషనర్ ఎం జస్వంతరావు ఆదేశాల మేరకు పట్టణంలోని వివిధ సచివాలయాల పరిధిలోని ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి హిమోగ్లోబిన్, బిపి, షుగర్ టెస్టులను నిర్వహించి ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాధులు తో బాధపడుతున్న వారిని గుర్తిస్తున్నారు. ఆన్లైన్లో నమోదు చేసిన వివరాల ప్రకారం వచ్చే నెల ఐదు నుంచి ప్రారంభం కానున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నిర్దేశించిన ప్రత్యేక వైద్య శిబిరాల్లో స్పెషలిస్ట్ డాక్టర్లచే వైద్య పరీక్షలు, చికిత్స, ఉచిత మందులు పంపిణీ ఉంటుందని రోగులకు వివరిస్తున్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి- తాడికొండ

మండలంలోని కంతేరులో నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్ కుమార్ సోమ వారం జడ్పీ ఉన్నత పాఠశాల నందు విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు రైటింగ్ ప్యాడ్లు ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదనపు గదులు నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలలో హిందీ పం డిట్‌ను నియమించాలని కోరుతూ సురేష్‌కుమార్‌కు ఉపా ధ్యాయులు వినతిపత్రం అంద జేశారు. కార్యక్రమంలో మం డల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ బి.మహేష్ బాబు, ఉపసర్పంచ్ నరసింహారావు పాల్గొన్నారు.

జనసేన నాయకులు గృహనిర్బంధం

ప్రజాశక్తి-మంగళగిరి

అక్రమ మైనింగ్ ను వ్యతిరేకిస్తూ జనసేన చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. దీంతో సోమవారం మంగళగిరి పట్టణంలోని జనసేన నాయకులను పోలీసులు గహ నిర్బంధం చేశారు. ఇంటి నుండి బయటకు రానివ్వ కుండా పోలీసులను కాపలా ఉంచారు. గృహనిర్బంధంలో జనసేన నాయకులు చల్లపల్లి శ్రీనివాసరావు, మునగపాటి వెంకట మారుతి రావు, జంజనం వెంకట సాంబశివరావు, సిహెచ్ అవినాష్ ఉన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

మల్కాపురం జంక్షన్ వద్ద ప్ల కార్డులు పట్టుకొని ఆందోళనకు దిగిన జనసేన జిల్లా, మండల అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు, యెర్ర గోపు నాగరాజుతో పాటు మరికొంతమందిని అదుపులోకి తీసుకొని తుళ్లూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారి వా హనాలను సీజ్ చేశారు. సాయంత్రం 6 గంటల సమయంలో వారిని విడిచి పెట్టారు.

జిఎంసి స్పందనకు 32 ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజల నుండి అందే ఫిర్యాదులు, అర్జీలు రీఓపెన్ అయితే విభాగాధిపతులే స్వయంగా పరిశీలించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం జిఎంసి కౌన్సిల్ హాల్లో స్పందన నిర్వహించారు. కమిషనర్ తొలుత గత వారం స్పందనలో అందిన ఆర్జీల పరిష్కారంపై సమీక్షించి, కొన్ని విభాగాల అధికారులు ఫిర్యాదు పరిష్కారం కాకుండానే క్లోజ్ చేస్తున్నారని, ప్రజలు తిరిగి మరలా ఫిర్యాదు రీ ఓపెన్ చేస్తున్నారని, సదరు ఆర్జీలను విభాగాదిపతే నేరుగా పరిశీలించి పరిష్కరించాలని, సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే చర్యలకు సిఫార్స్ చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మొత్తం 32 ఫిర్యాదులు అందగా, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 11, ఇంజినీరింగ్ విభాగం 8, రెవెన్యూ విభాగం 8, ప్రజారోగ్య విభాగం 4, ఉపా సెల్ విభాగం సంబంధించి 1 ఫిర్యాదు ఉన్నాయి. ఆయా ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, ఎస్.ఈ. భాస్కర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్, బయాలజిస్ట్ మధుసూదన్, మేనేజర్ శివన్నారాయణ, ఉపా సెల్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, ఏసిపిలు, ఈఈలు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

పార్కుల్లో కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వాలి

కమిషనర్‌కు మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ వినతి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ పార్కులలో పని చేస్తున్న కార్మికులకు రెయిన్ కోట్‌లు, బూట్లు, సేఫ్టీ పరికరాలు ఇవ్వాలని, చనిపోయిన, రిటైర్ అయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం నగర కమిషనర్‌కు స్పందనలో అర్జీ అందచేశారు. ఈ సందర్భంగా ముత్యాలరావు మాట్లాడుతూ పార్కులలో పనిచేసే కార్మికులు డివైడర్లలో మొక్కలు కటింగ్ చేసేటప్పుడు వర్షాలకు తడిచి ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల రెయిన్ కోట్‌లు, సేఫ్టీ పరికరాలు వెంటనే ఇవ్వాలని ఇవ్వాలని కోరారు. కమిషనర్ స్పందిస్తూ పార్కు కార్మికులకు సేఫ్టీ పరికరాలు వెంటనే ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ఇంజినీర్ ను ఆదేశించారు. చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

పారిశుధ్య పనులు పక్కాగా చేపట్టాలి

ప్రజాశక్తి-గుంటూరు

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యంగా ఉండే అది. కారులు, కార్యదర్శులపై కఠిన చర్యలు తప్పవని, నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ జరగాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ జాకీర్ హుస్సేన్ నగర్, వినోభా నగర్, శీలంవారి వీధి, బాలజి నగర్, ఎల్.బి.నగర్, లాలాపేట, పట్నం బజార్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేసి ప్రజారోగ్య అధికారులకు, శానిటేషన్ కార్యదర్శులకు తగు ఆదేశాలు జరీ చేశారు. తొలుత జాకీర్ హుస్సేన్ నగర్‌లో ఈ-ఆటో ద్వారా ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించి, ఆటో ద్వారా ఎన్ని గంటలకు చెత్త సేకరణ ప్రారంభిస్తుంది, ఎంత సమయానికి పూర్తి అవుతుంది, ఇంటింటికి ఏ సమయానికి చెత్త సేకరణ కోసం వస్తుంది స్థానిక ప్రజలను, శానిటేషన్ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ మాట్లాడుతూ ఈ-ఆటో ప్రతి రోజు నిర్దేశిత సమయంలోనే డోర్ టు డోర్ చెత్త సేకరణకు వెళ్లాలని, కేటాయించిన ఇళ్ళ నుండి నూరు శాతం చెత్త సేకరణ జరగాలన్నారు. ఆటో డంపింగ్ పాయింట్‌లో అన్‌లోడ్ చేసే సమయం తగ్గేలా యార్డ్‌లో ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఆటో వెంబడి కార్యదర్శి ఉండి ప్రజలకు తడిపొడి వేరుగా వ్యర్థాలు ఇవ్వాలని, రోడ్ల మీద, కాల్వల్లో వేయకూడదని అవగాహన కల్పించాలని ఆదేశించారు. కార్యదర్శులు తప్పనిసరిగా మస్టర్ సమయానికి విధుల్లో ఉండాలని, నిర్లక్ష్యంగా ఉండే వారి పై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఉదయం ఇళ్లల్లో చెత్త సేకరణ అయ్యాక మధ్యాహ్నం గ్యాంగ్ వర్క్ ద్వారా డివిజన్లో సమస్యాత్మక ప్రాంతాల శుభ్రం చేయించాలని, గ్యాంగ్ వర్క్ షెడ్యూల్, కార్యదర్శుల, కార్మికుల హాజరు ప్రతి రోజు తమకు పంపాలని ఎంహెచ్ఓని ఆదేశించారు. లాలాపేటలో పలు ప్రాంతాల్లో 10 గంటల తర్వాత కూడా చెత్త కుప్పలు ఉండడంపై శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేసి, వెంటనే తొలగించాలని, వాహనాలు అవసరమైతే వెహికిల్ షెడ్ ఏ.ఈ.తో సమన్వయం చేసుకోవాలన్నారు. పర్యటనలో కార్పొరేటర్ మహమూద్, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్, ఎస్.ఎస్. రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్లు ఎం.ఐజాక్, డి.ప్రసాద్, కార్యదర్శులు పాల్గొన్నారు.

స్పందనకు సమస్యల వెల్లువ

223 అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు

స్పందనలో ప్రజలనుండి అందిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాల్లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డిఆర్ఓ కె.చంద్రశేఖర్‌రావు, డిఆర్‌డిఎ పీడీ హరిహరనాథ్, సమగ్ర శిక్ష ఏపిసి విజయలక్ష్మి ప్రజల నుండి 223 అర్జీలను స్వీకరించి, వాటిని పరిష్కారానికి సంబంధిత అధికారులకు అందించారు.

చేసిన పనులకు నిధులు విడుదల చేయాలి

టిడిపి మద్దతు దారుడినని, తనను వైసిపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెడుతుంది అని, చేసిన పనులకు సంబంధించి బిల్లులు విడుదల చేయకుండా అడ్డుకుంటున్నారని పెదకాకాని మండలం, వెంకటకృష్ణాపురం సర్పంచ్ ధూళిపాళ్ల వెంకటశ్వరరావు స్పందనలో ఫిర్యాదు చేశారు. హెల్త్ వెల్‌నెస్ సెంటర్ నిర్మాణానికి సంబంధించి రూఫ్‌లెవల్ పూర్తి అయినా రూ.4.21 లక్షలు పది నెలలుగా బిల్లులు విడుదల కాలేదన్నారు. అలాగే గ్రామంలో పనిచేసిన వివిధ రకాల పనులకు సంబంధించి సుమారు రూ.10 లక్షల వరకూ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. స్పందనలో అర్జీలు ఇచ్చినా పరిష్కారం కావట్లేదన్నారు. తెనాలి పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హెల్త్ వెలెనెస్ సెంటర్‌కి యం.బుక్‌ద్వారా అనుమతించి,ఓఎఫ్‌టిఓలు జనరేట్ చేయమని ఎంపిడిఓకు తెలిపినా చేయట్లేదన్నారు. దీనిపై హైకోర్టులో వ్యాజ్యం నడుస్తున్నందున ఎఫ్‌టిఓల జనరేషన్‌లో వైఫల్యానికి బాధ్యులు ఎవరో కోర్టుకు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో ఆరుదల లక్ష్మీనారాయణ, డి.సంతోష్‌కుమార్, కె.మాణిక్యరావు తదితరులున్నారు.

గుంటూరు ఛానల్‌లో తూటాకు తీయించాలి

గుంటూరు ఛానల్‌లో తూటాకా, గుర్రపు డెక్క తీయించాలని వట్టిచెరుకూరు మండలం, సౌపాడు రైతులు స్పందనలో అర్జీ అందచేశారు. ఈ సమస్యపై ఇప్పటికే నాలుగు సార్లు స్పందనలో అర్జీ అందచేసినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. గుర్రపు డెక్క తొలగించటానికి కాంట్రాక్ట్ పొందిన కాంట్రాక్టర్ కొద్దిగా తీసి ఆపేస్తున్నాడన్నారు. మూడు నెలలుగా అధికారులు కాల్వపైకి వచ్చి, పర్యవేక్షణ చేయట్లేదన్నారు. దీంతో పనులు నత్తనడకన నడుస్తున్నాయన్నారు. ఇంకా 10 కిలోమీటర్ల పాటు తొలగించాల్సి ఉందన్నారు. అయితే ఇప్పటికే నీరు లేక వరి పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి గుర్రపు డెక్కను యుద్ధప్రాతిపదికన తొలగించి, నీరు విడుదల చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో గోగుల వీరారెడ్డి, గోగుల శంకర్‌రెడ్డి, గోగిరెడ్డి మస్తాన్‌రెడ్డి, సింగారెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు.

శ్రీనందిని వరి విత్తనాలతో దిగుబడి తగ్గింది



నంద్యాలలోని శ్రీనందిని సీడ్స్ వారి వరి విత్తనాల వల్ల దిగుబడి తగ్గిందని, తమకు న్యాయం చేయాలని వట్టిచెరుకూరు మండలం, సౌపాడుకు చెందిన భవనం శ్రీనివాసరెడ్డి అర్జీ అందచేశారు. గ్రామంలో ఆరుగురు రైతులు 125 బస్తాల విత్తనాలు కొనుగోలు చేశామన్నారు. మొలక శాతం బాగానే ఉన్నా 40 శాతం బెరుకులు ఉన్నాయని, దీంతో దిగుబడి తగ్గిందని చెప్పారు. వారం రోజుల క్రితం దీనికి సంబంధించిన పంట, బిల్లుల వివరాలు కంపెనీ వారికి వాట్సాప్ చేశామని ఇంత వరకూఎలాంటి స్పందన లేదన్నారు. కావున తమకు న్యాయం చేయాలని కోరారు.

పట్టాలివ్వాలని వినతి

పెదకాకాని మండలం, నంబూరు, కాళీగార్డెన్స్ వద్ద గల స్వర్ణపురి కాలనీలో గత 15 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని కాలనీ వాసులు స్పందనలో అర్జీ అందచేశారు. తాము నివశిస్తున్న భూమి అసైన్డ్ భూమి అని, పది సంవత్సరాలకుపైగా నివాసం ఉంటున్న వారికి జిఓ 55, 60 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసే సదుపాయం ఉన్నందున తమకు రిజిస్ట్రేషన్ చేసి, పట్టాలు మంజూరు చేయాలని కోరారు. కాలనీలో 260 కుటుంబాలు నివాసం ఉంటున్నామని, భూములకు తమకు హక్కులు కల్పించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో ఎన్.రామచంద్రరావు, షేక్.మహ్మద్‌ఉస్మాన్ తదితరులున్నారు.

తెనాలిలో స్పందనకు 11 అర్జీలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : సోమవారం నిర్వహించి న స్పందన కార్యక్రమంలో అర్జీదారుల నుంచి 11 అర్జీలు వచ్చాయి. రెవిన్యూ కు సంబంధించి-1, మున్సిపాలిటీ-2, పంచాయితీరాజ్ శాఖ-2, రోడ్లు-భవనాలు-2, హౌసింగ్-1, సీనియర్ సిటిజెన్ సమస్యలపై ఒక అర్జీ స్వీకరించినట్లు తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి పి వరప్రసాద్ తెలిపారు.

వివిఐటి లో మామా మశ్చీంద్ర చిత్ర బృందం సందడి

ప్రజాశక్తి - తెనాలి

వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నంబూరులో సోమవారం 'మామా మశ్చీంద్ర' చిత్రం యూనిట్ సందడి చేసింది. సుధీర్ బాబు, ఈషా రెబ్బా, మృణాళిని రవి ప్రధాన పాత్రలలో శ్రీ వెంకటేశ్వర మూవీస్ ఎల్ఎల్పి పతాకంపై తెరకెక్కిన చిత్రం వచ్చే నెల 6న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రం ప్రచారంలో భాగంగా కళాశాలకు వచ్చిన బృందం విద్యార్థులతో సరదాగా గడిపింది. విద్యార్థులు చిత్రం యూనిట్‌తో సెల్ఫీలకు, నృత్యాలకు పోటీ పడ్డారు. హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ వైవిధ్య భరితమైన కథనంతో చిత్రం రూపుదిద్దుతుందని, ఈ చిత్రంలో తాను త్రిపాత్రాభినయం చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి, చిత్రం డైరెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

సెల్ఫీలకు ఫోజులిస్తున్న చిత్ర బృందం